بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

తెలుగు వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి 4

సంచిక 29

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

18 జులై 2019, 14 జుల్ ఖాయిదా 1440, హి.ఖ, 18 వఫా 1398, హి.శ.

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَاعۡتَصِمُوۡا بِحَبۡلِ اللّٰہِ جَمِیۡعًا وَّلَا تَفَرَّقُوۡا ۪ وَاذۡکُرُوۡا نِعۡمَتَ اللّٰہِ عَلَیۡکُمۡ اِذۡ کُنۡتُمۡ اَعۡدَآءً فَاَلَّفَ بَیۡنَ قُلُوۡبِکُمۡ فَاَصۡبَحۡتُمۡ بِنِعۡمَتِہٖۤ اِخۡوَانًا ۚ (آل عمران:104)

మీరందరు కలసి కట్టుగా అల్లాహ్ సూత్రమును పట్టుకొనుడు. మీలో మీకు విభేదములుండరాదు. అల్లాహ్ మీకు చేసిన ఉపకారమును జ్ఞాపకముందుంచు కొనుడు. మీరు పరస్పరము శత్రువులుగా నున్నప్పుడు అతడు మీ హృదయములను ప్రేమతో ఏకమొనర్చెను. అతని అనుగ్రహముతో మీరు సోదరులైరి.
(ఆలే ఇమ్రాన్: 104)

**అనగా రిబాత్ (మనస్సు లేదా హృదయము) వారి శక్తి సామర్థ్యములు అల్లాహ్ ఆదేశాను సారం నడుచు కొనునట్లు ఉండవలెను. ఒకవేళ అలా లేకున్నచో మానవునికి మరియు అతని అతి భయంకరమైన శత్రువు అనగా షైతాన్‌తో అంతర్గతముగా , అన్ని వేళలా, అన్ని కోణాల నుండి జరుగు యుద్ధానికి, పోరాటానికి అవి అనుకూలమైనవిగా ఉండవు.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

### రిబాత్(యుద్ధ గుర్రములు)

శత్రువు దేశ సరిహద్దుల వద్ద కట్టివేసే గుర్రాలను రిబాత్ అంటారు. అల్లాహ్ తాలా అనుచరులను శత్రువులతో పోరాడుటకు ఎల్లప్పుడు సిద్ధముగా ఉండమని ఆదేశించడమైనది. పైగా ఈ రిబాత్ అనే పదముతో వారిని పూర్తి సామార్థ్యలతో, స్వచ్ఛతతో ఉండమని శ్రద్ధ కల్పించడం జరిగింది. వారికి రెండు బాధ్యతలు గలవు. ఒకటి బాహ్యాశత్రువులతో పోరాటం చేయడం, రెండవది అంతర్మథనం కోసం పోరాడడం. రిబాత్ యొక్క నిఘంటుపరమైన అర్థమేమనగా మనస్సు మరియు మానవ హృదయము. ఇక్కడొక అరుదైన విషయాన్ని తెలుపడం జరిగింది. అదేమనగా గుర్రాలు ఎప్పుడైనను వాటికి తర్ఫీదు ఇచ్చిన పనినే చేస్తుంటాయి. వాటికి శిక్షణ చాలా అవసరం. నేడు కూడ ఈ విధముగానే గుర్రములకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఏ విధముగానైతే పిల్లలకు పాఠశాలలో ఎంతో శ్రద్ధతో, జాగ్రతతో శిక్షణ ఇవ్వడం జరుగుతుందో అదే విధముగా వాటికి కూడ నేడు అంతే శ్రద్ధతో, జాగ్రతతో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఒకవేళ వాటికి శిక్షణ ఇవ్వకున్నచో అవి సవ్యముగా నడుచుకోవు. పైగా అవి పూర్తిగా నిరుపయోగముగా మారుతుంటాయి. ప్రయోజనాత్మకతకు బదులు నష్టాన్ని చేకూర్చేవి, భయాన్ని తలపెట్టేవిగా మారుతాయి.

ఈ సంకేతము సూచించు విషయమేమనగా మానవుని మనస్సు కూడ శిక్షణ భరితమైనది కావలెను. అనగా రిబాత్ (మనస్సు లేదా హృదయము) వారి శక్తి సామర్థ్యములు అల్లాహ్ ఆదేశాను సారం నడుచు కొనునట్లు ఉండవలెను. ఒకవేళ అలా లేకున్నచో మానవునికి మరియు అతని అతి భయంకరమైన శత్రువు అనగా షైతాన్‌తో అంతర్గతముగా , అన్ని వేళలా, అన్ని కోణాల నుండి జరుగు యుద్ధానికి, పోరాటానికి అవి అనుకూలమైనవిగా ఉండవు. ఏ విధముగానైతే యుద్ధములో శారీరక శక్తి సామర్థ్యలతో పాటు యుద్ధనైపుణ్యత కూడ చాలా ముఖ్యమో, అదే విధముగా అంతర్గతమైన యుద్ధానికి, జిహాద్ కొరకు మానవ మనస్సు అందుకు అనుగునముగా శిక్షణ కల్గి ఉండవలెను. ఒకవేళ అలా కాకున్నచో షైతాన్ అతనిపై ఆధిక్యతను సాధించును. ఫలితముగా అతడు చాలా ఘోరముగా, నీచముగా అవమానించబడును. ఉదా॥ ఒక వ్యక్తి ఫిరంగులు, మందు గుండ్లు, యుద్ధపు ఆయుధాలన్ని ఏర్పాటు చేసుకున్నను వాటిని ఉపయోగించే విధానం తెలియకున్నచో అతడు శత్రువు ముందు క్షణంకూడ నిలువలేడు. అదే విధముగా మరొక వ్యక్తి బాణాలు, విల్లును, యుద్ధ సామాగ్రిని కల్గి యుండి, వాటిని ఎలా ఉపయోగించాలో కూడ నేర్చుకొన్ని ఉన్నప్పటికి అతని చేతులలో బలం లేకున్నచో అతడు కూడ ఎన్నడు విజయంను సాధించలేడు. కావున ఇక్కడ తెలియునదేమనగా, ఎప్పటి వరకైతే ప్రతి రోజు వ్యాయామం చేస్తూ శరీరంలో శక్తిని పొంపొందించు కోనంత వరకు కేవలం యుద్ధం ఎలా చేయ్యాలో తెలిసినంత మాత్రమున, ఆయుధాలను ఎలా ఉపయోగించాలో తెలిసినంత మాత్రమున అది ఎన్నడు ప్రయోజనంను కల్గించదు, లాభమును చేకూర్చదు. ఒక వ్యక్తి ఖడ్గంను తిప్పడం నేర్చుకొని, ప్రతిరోజు వ్యాయామం చేయకుండ కూర్చొని ఒక్కసారిగా యుద్ధములో పాల్గొన్నచో అతడు యుద్ధములో మూడు నాలుగా సార్లు ఖడ్గంను తిప్పగానే, ఒకటి రెండు సార్లు దాడి చేయగానే అతని చేతులకు నొప్పి పుట్టును. అతడు అలసిపోయి నిరుపయోగముగా మారును. చివరికి అతడే శత్రువుకు వేటగా మారును.

### కఠోర దీక్ష, ప్రయత్నం:

ఎప్పటి వరకు ఆచరణ, ప్రయత్నం, కఠోర దీక్ష చేయకుండా కేవలం విద్య, నైపుణ్యం, శిక్షణ ఎలాంటి ప్రయోజనంను చేకూర్చలేవనే సత్యాన్ని అర్థం చేసుకొనుడు, బాగుగా అర్థం చేసుకొనుడు. ప్రభుత్వం కూడ ఈ కారణముగానే సైనికులను ఖాళిగా కూర్చోనివ్వదు. శాంతి భద్రతలు నెలకొంటున్న రోజులలో కూడ ఒక అసత్యపు యుద్ధాన్ని సృష్టించి సైనికులను ఖాళిగా ఉండకుండా చేస్తుంది. సాధరణ రోజులలో పేరేడ్ మరియు సెల్యూట్ వంటి వ్యాయమములను చేయిస్తూనే ఉంటుంది.

ఇప్పుడే నేను తెల్పినట్లుగా మైదానములో విజయం సాధించుటకు ఒకవైపు ఆయుధాలను ఉపయోగించే విధానంను గూర్చి అవగాహనతో పాటు రెండవ వైపు వ్యాయామము, సమయానుకూలంగా ఉపయోగించడం కూడ తప్పకుండా తెలిసి ఉండాలి. అదే విధముగా యుద్ధములో, పోటీలలో పాల్గొనుటకు శిక్షణభరితమైన గుర్రములు కావలెను. అనగా ఫిరంగులు, తుపాకుల కాల్పుల శబ్దానికి భయపడని గుర్రములు కావలెను. దుమ్ము, దూళి మొ॥నవి వ్యాపించినచో వెనుదిరుగకుండా ముందుకు వెళ్ళునవి కావలెను. అదే విధముగా మనస్సు పరిపూర్ణతకు వ్యాయమము, కఠోర దీక్ష, స్వచ్ఛమైన పరిజ్ఞానం లేకున్నచో దేవుని శత్రువుతో చేయు యుద్ధ మైదానంలో సఫలీకృతులు, విజేయులు కాలేరు.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 44-46, ప్రచురణ 2018, ఖాదియాన్)

### 125వ వార్షిక బహిరంగ సభ, ఖాదియాన్

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 125వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు 27, 28, 29, డిసెంబర్ 2019 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్. ( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం:-** సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 07 జూన్ 2019 తేదీన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్ లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

నేటి నుండి మరల బద్రి అనుచరుల ప్రస్తావన మొదలు పెట్టుచున్నాను. వీరిలో మొదటి పేరు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ తారిఖ్(రజి). అల్లామా జౌహరి ఇట్లు తెల్పిరి. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ తారీఖ్ జఫ్రారి (రజి) బదర్ యుద్ధములో పాల్గొన్నారు. ఉర్వా వీరి పేరు అబ్దుల్లాహ్ బిన్ తారీఖ్ బల్వీ అని పేర్కొనడం జరిగింది. వీరి తెగవారు అన్సార్ తెగకు మిత్రులు. మరి కొందరు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ తారీఖ్ బల్వీ అన్సార్‌లోని బనూ జఫర్ తెగకు మిత్రులు అని పేర్కొన్నారు. అబ్నే హష్షామ్ ప్రకారం వీరు బిల్లి తెగకు చెందిన వారు. అబ్దు బిన్ రిజాహ్ తెగకు మిత్రులు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ తారిఖ్‌నకు హజ్రత్ ము'తబ్ బిన్ ఉబైద్ రజియల్లాహు అన్హు అఖ్యాఫి సోదరులు. (తల్లి ఒకరై తండ్రి వేర్వేరు అయిన సోదరులు). హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ తారీఖ్ (రజి) తల్లి బనూ ఉజర్ తెగకు చెందిన బనూ గాహిల్ శాఖకు చెందినవారు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ తారిఖ్, హజ్రత్ ము'తబ్ బిన్ ఉబైద్ బదర్ యుద్ధము, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి. రజీ సంఘటన రోజున ఈ ఇద్దరు సోదరులు అమరులైరి. హిజ్రి మూడవ సంవత్సరంలో అజల్, ఖారహ్‌కు చెందిన కొందరు వ్యక్తులు వచ్చి మనవి చేయగా వారికి ధర్మము నేర్పుటకు, పవిత్ర ఖుర్ఆన్, ఇస్లామీ శాసనము బోధించుటకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆరుగరు మరొక కథనము ప్రకారము పది మందిని పంపిన వారిలో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ తారిఖ్ కూడ యుండిరి. హజీల్ తెగ స్థిరాస్థి అయిన హిజాజ్ చెలిమ అనగా రజీ ప్రాంతమునకు వీరు చేరినప్పుడు హజీల్ తెగస్తులు మోసమునకు పాల్పడుచు ఈ అనుచరులను చుట్టుముట్టిరి. కుట్రపూరితంగా వీరితో యుద్ధము చేసిరి. వీరిలోని 7 గురు అనుచరుల పేర్లు ఇట్లు గలవు.

హజ్రత్ ఆసిమ్ బిన్ సాబిత్, హజ్రత్ ముర్‌సద్ బిన్ అబూ ముర్‌సద్, హజ్రత్ ఖుబైబ్ బిన్ అదీ, హజ్రత్ ఖాలిద్ బిన్ బకీర్, హజ్రత్ జైద్ బిన్ దస్నా, హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ తారిఖ్, హజ్రత్ ము'తబ్ బిన్ ఉబైద్. వీరిలో హజ్రత్ ముర్‌సద్, హజ్రత్ ఖాలిద్, హజ్రత్ ఆసిమ్, హజ్రత్ ము'తబ్ బిన్ ఉబైద్ సంఘటనా స్థలంలోనే మృతి చెందిరి. హజ్రత్ ఖుబైబ్, హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ తారిఖ్, హజ్రత్ జైద్ లొంగిపోగా అవిశ్వాసులు వారిని బంధించి, వారిని మక్కా వైపు తీసుకొని పోవుచుండిరి. మక్కా నుండి ఐదు మైళ్ల దూరాన వున్న జుహ్‌రాన్ లోయ అయిన ప్రాంతమునకు వీరు చేరుకున్నప్పుడు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ తారిఖ్ తమ తాడు విడిపించుకొని, తమ ఖడ్గము చేత పట్టుకొనిరి. ఈ అనూహ్య పరిస్థితిని చూచిన అన్యారాధకులు వెనక్కి జరిగి వారిని రాళ్లతో కొట్టడం మొదలు పెట్టిరి. తుదకు వారు అమరులైరి. వారి సమాధి జుహ్‌రాన్‌లో గలదు. రజీ సంఘటన హిజ్రి 36 నెల అనగా సిఫర్‌లో సంభవించినది. (సీరత్ ఇబ్నే హష్షామ్, పుట 464, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001) ఉసదుల్ ఘాబా సంపుటి 3, పుట 284-285, అబ్దుల్లాహ్ బిన్ తారీఖ్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003).( అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి పుట 347, అబ్దుల్లాహ్ బిన్ తారీఖ్ వ అఖూహు అల్ ఉమ ము' అతిబ్ బిన్ ఉబైద్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990) (సహి బుఖారి, కితాబుల్ జిహాద్, బాబ్ హల్ యస్తాసిర్ అర్రిజాల్ ..... హదీస్ 3045) హజ్రత్ హస్సాన్ (రజి) ఈ అనుచరులను గూర్చి ప్రసావించుతూ తన కవితలో ఈ విధముగా తెల్పిరి.

వబ్‌ను ద్దాసినతి వబ్‌ను తారీఖిన్ మిన్‌హుం
వఅఫాహు సమ్మ హిమాముహుల్ మక్‌తూబు.
మరల ఇలా పేర్కొనిరి.
సల్లల్ ఇలాహు అలల్లజీనా తతబాఊ
యౌమ ర్రజిఇ ఫ ఉక్రిమూ వ ఉసీబూ.

మొదటి పంక్తికి అర్థం ఇలా గలదు. హజ్రత్ ఇబ్నే దసీన (రజి) మరియు హజ్రత్ ఇబ్నే తారీఖ్ (రజి)లు ఎక్కడైతే వారి మరణం లిఖించి యుండేనో అక్కడే మరణించిన వారిలో వీరు కూడ గలరు. మరల రెండవ కవితలోని మొదటి పంక్తి అర్థం ఈ విధముగా గలదు. ఆరాధనకు అర్హుడైన అల్లాహ్ తాలా రజిఇ యుద్ధములో అమరులైన వారిపై చల్లని చూపును కురిపించెను. వారిని గౌరవించడం జరిగింది. వారికి పుణ్యఫలము నొసంగబడింది. (అల్ ఇస్తియాబ్, సంపుటి 3, పుట 928-929, అబ్దుల్లాహ్ బిన్ తారీఖ్ దారు జ్జీల్ బెహ్‌రూత్ 1992)

రజిఇ ఘటనను గురించి కొందరి అనుచరుల ప్రస్తావనలో నేను కొంత మేరకు తెలియపర్చాను. మరి కొంత మేరకు ఇక్కడ కూడ ప్రస్తావించెదను. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి) గారు పేర్కొన్న విషయమును మరి కొంత సంక్షిప్త రూపంలో మీ ముందు ప్రస్తావించెదను.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు నలువైపుల నుండి అవిశ్వాసుల భయంకరమైన దాడులు, పన్నాగాలను గూర్చి సమాచారం అందుచుండెను. ఉహద్ యుద్ధం వలన అవిశ్వాసులు చాలా ధైర్యవంతులైనారు, గర్వాన్ని కూడ ప్రదర్శించసాగిరి. వారి వైపు నుండి చాలా భయంకరమైన ఆపద వచ్చునని ఆందోళన కలుగసాగెను. కావున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హిజ్రి 4వ సంవత్సరంలో ముసల్మానుల మాసాలలో ఒక మాసమైన సిఫర్‌లో తమ పది అనుచరులతో ఒక బృందమును సిద్ధము చేసిరి. వారికి ఆసిమ్ బిన్ సాబిత్(రజి)ను న్యాయకునిగా నియమించిరి. రహస్యముగా మక్కా సమీపమునకు చేరుకొని, ఖురైష్ స్థితిగతులను తెలుసుకోవాలని ఆదేశించిరి. వారి ఆలోచనలు, పన్నాగాలను గూర్చి, వారి కదళికలను గూర్చి ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వెను వెంటనే సమాచారంను అందివ్వమని ఆదేశించిరి. ఇంకా ఈ బృందము బయలు దేరకముందే అజల్, ఖారహ్ తెగలకు చెందిన కొందరు వ్యక్తులు హుజూర్ (స) వద్దకు వచ్చి 'మా తెగలలో చాలా మంది ఇస్లాం వైపు ఆకర్షితులగుచున్నారు. మా వెంట కొందరిని మీరు పంపినచో వారు మాకు ఇస్లాం గురించి వివరించగా మేము ఇస్లాం స్వీకరించవచ్చును' వేడుకొనిరి. సమాచారము తెలుసుకునేందుకు మక్కాకు పంపుటకు సిద్ధము చేసిన బృందమునే ఆయా తెగల వారి కోరిక మేరకు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాచారం సేకరించుటకు బదులుగా వారి వెంట పంపిరి. అనంతరం వీరు అసత్యులని తేలినది. వాస్తవానికి వీరు బనూ లిహ్యాన్ చెప్పినందున మదీనా వచ్చిరి. వీరు తమ నాయకుడు సుఫ్యాన్ బిన్ ఖాలిద్ హత్యకు ప్రతీకారము తీర్చుకొనుటకు ఇలా కుట్ర పన్నిరి. అనగా ఈ సాకుతో మదీనా నుండి కొందరు ముస్లిములు బయలు దేరినచో వారిని హతమార్చవచ్చునని భావించిరి. ఇలా సహకరించినందుకు బనూ లిహ్యాన్ వారు అజల్, ఖారహ్ ప్రజలకు చాలా ఒంటెలను బహుమతిగా ఇస్తామని వాగ్దానము చేసిరి. అజల్, ఖారహ్ తిరుగబాటుదారులు అస్ఫాన్, మక్కాకు మధ్యలో చేరినప్పుడు ముస్లిములు మాతో వస్తున్నారు మీరు ప్రతీకారము తీర్చుకొనుటకు రాగలరని బనూ లిహ్యాన్ వారికి రహస్యముగా సమాచారము పంపించిరి. బనూలిహ్యాన్ తెగవారు వంద మంది విల్లుకారులతో కూడిన రెండు వందల యువకులను పంపించిరి. అనగా వారు పిలవగానే వచ్చిరి. ముస్లిములను వెంబడించుచు వారు రజీ ప్రాంతములో తారసపడిరి.

మొత్తం పది మంది, మరి కొన్ని కథనాలలో ఏడుగురు అని పేర్కొనడం జరిగింది. ఆయుధాలతో సిద్ధముగా ఉన్న ఆ సైన్యాన్ని, రెండు వందల సైనికులను , రెండు వందల మంది అవిశ్వాసులను ఈ కొద్ది మంది ఎలా ఎదుర్కొనగలరు. కాని ముసల్మానులలో, అల్లాహ్ తాలా అనుగ్రహము వలన వారిలో విశ్వాసపు జ్వాలల వలన లొంగిపోవుటకు ఏ మాత్రం సిద్ధముగా లేకుండిరి. వెంటనే వారు వివేకముతో వ్యవహరించుచు ఎదురు దాడికి సిద్ధమగుటకు ఒక పర్వతము నెక్కిరి. మోసమును అనుచితముగా భావించని అవిశ్వాసులు మీరు క్రిందికి దిగండి మేము మిమ్ములను హతమార్చమని గట్టి వాగ్దానము చేయుచున్నామని మాటిచ్చిరి. మేము మీ వాగ్దానమును నమ్మలేమని, మేము క్రింది దిగి రాలేమని ఆసిమ్ సమాధానమిచ్చిరి. అనంతరం ఆసిమ్ ఆకాశము వైపు చూస్తూ ఇట్లనిరి. ఓ అల్లాహ్! నీవు మా పరిస్థితిని చూస్తున్నావు. తన ప్రవక్తకు మా ఈ స్థితిని తెలుపుము. అనంతరం ఆసిమ్, వారి సహచరులు పోరాడిరి. యుద్ధము చేయుచు చివరికి అమరులైరి. అలా ఏడుగురు అనుచరులు అమరులైన తరువాత కేవలం ఖుబైబ్ బిన్ అదీ, జైద్ బిన్ దస్నా, అబ్దుల్లాహ్ బిన్ తారిఖ్ మిగిలిపోయిరి. వాస్తవానికి వీరిని సజీవంగా బంధించాలని అవిశ్వాసులు భావించిరి. కనుక " ఇప్పుడు మీరు క్రిందికి దిగి రాండి. మేము మీకు ఎలాంటి నష్టము కలిగించమని మేము మీతో వాగ్దానము చేయుచున్నాము " అని నమ్మించుటకు ప్రయత్నించిరి. ఈ సారి వీరి వాగ్దానమును ముస్లిములు నమ్మి క్రిందికి దిగి వచ్చిరి. క్రిందికి రాగానే వీరిని అవిశ్వాసులు తమ బాణములతో బంధించిరి. ఇలా మీరు వాగ్దాన భంగమునకు పాల్పడుచున్నారు. ఇక ముందు ఇంకా మీరేమేమి చేస్తారో తెలియదని ముస్లిములనిరి. వారితో వెళ్లుటకు అబ్దుల్లాహ్ (అబ్దుల్లాహ్ అనగా అబ్దుల్లాహ్ బిన్ తారీఖ్ (రజి)) నిరాకరించిరి. అందుకని అవిశ్వాసులు వారిని కొంత దూరము వరకు గుంజుకుంటూ పోయిరి. (9వ పేజిలో చదువుము)

# జుమా ప్రసంగము

అబి తాలిబ్ లోయ నుండి బయటికి వచ్చిన తరువాత ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం తాయిఫ్ నగరంవైపు ప్రయాణం చేసిరి. ముసల్మానులు ఖురైష్‌ల కట్టడి నుండి బయటికి వచ్చిన తరువాత ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తమ కార్యకలాపాలను నిర్వహించుటకొనుటకు కొంత అవకాశం లభించింది. అనగా కొంత వరకు స్వతంత్రము లభించింది. అందువలన తాయిఫ్ నగరానికి వెళ్ళి అక్కడి ప్రజలకు ఇస్లాం సందేశంను అందించాలని ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిర్ణయించుకున్నారు.

బద్రి అనుచరులతో మహిళలకు కూడ అనుబంధము గలదు. ఆ మహిళల ప్రస్తావన కూడ కొందరు అనుచరుల ప్రస్తావనలో ప్రస్తావించడం జరుగుతుంది. తద్వారా ఆ మహిళల ఉన్నత స్థాయి కూడ మనందరికి తెలియవచ్చును. అందుకే నేను వారిని కూడ వీరితో ప్రస్తావిస్తుంటాను.

"జైద్ బిన్ హార్స చివరికి జైనబ్(రజి)కు విడాకులు ఇచ్చును. ఆ తరువాత జైనబ్ మీ వివాహంలోకి వచ్చునని" ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ముందునుండే దైవవాణి అందినది. అందుకోసమే హుజూర్ (స) ఈ విషయంను తమ స్వీయ వ్యవహారముగా భావించి, వారి వ్యవహారముతో తమకు ఎలాంటి సంబంధం లేని విధముగా, వారి విడాకులలో తమ పాత్ర ఏమాత్రం ఉండకూడదని చాలా వరకు ప్రయత్నించారు. సాధ్యమైనంత వరకు వారు కలసి జీవించునంత కాలం జీవించునట్లుగా ప్రయత్నించేవారు.

మొత్తానికి ఆ దైవవాణి అవతరించిన తరువాత ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం హ్రజత్ జైనబ్(రజి)తో వివాహమాడుటకు సముఖతను చూపిరి. వాస్తవానికి జైనబ్(రజి)ను వివాహం చేసుకోవాలనే ఆలోచన గాని, కోరికగాని ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఎన్నడు కలుగలేదు, ఆ దైవవాణిలో హుజూర్(స) ప్రమేయం కూడ ఏమియు లేదు. అనంతరం హ్రజత్ జైద్ ద్వారనే హ్రజత్ జైనబ్‌నకు వివాహ సందేశము పంపిరి. హ్రజత్ జైనబ్ (రజి) ఈ వివాహాన్ని ఒప్పుకొన్న తర్వాత ఆమె సోదరుడు అబూ అహ్మద్ బిన్ జహష్ ఆమె తరపున వలి (సంరక్షకులై)గా వ్యవహరిస్తూ నాలుగు వందల దిర్హమ్‌ల మెహెర్‌తో ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో వివాహం జరిపించిరి.

ఈ వివాహం ద్వారా ఒక దురాచారమును అంతమొందించవలసి యుండెను. దాని ప్రభావంను కూడ తుడిచివేయవలసి యుండెను. (దత్తత పుత్రుని భార్యతో వివాహము చేసుకోరాదనే ఒక దురాచమును తొలగించి, దాని ప్రభావమును ముగించాలనే ఉద్దేశముతో ఈ వివాహము జరిగెను.)

సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హ్రజత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 14 జూన్ 2019 ( 14 ఎహ్సాన్ 1398 హి.ష) తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُولُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

గత ఖుత్బాలో నేను హ్రజత్ జైద్ బిన్ హార్స(రజి) విషయములను గూర్చి తెలుపుచుంటిని. అందులో భాగంగానే తాయిఫ్ ప్రయాణ సంఘటనను ప్రస్తావించితిని. ఈ ప్రయాణము గురించి మరి కొన్ని వివరములు హ్రజత్ సాహిబ్జాదహ్ మిర్జా బషీర్ అహ్మద్ గారి రచన సీరత్ ఖాతమున్నబియ్యీన్ పుస్తకము నుండి తెలిపెదను.

అబి తాలిబ్ లోయ నుండి బయటికి వచ్చిన తరువాత ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం తాయిఫ్ నగరంవైపు ప్రయాణం చేసిరి. ముసల్మానులు ఖురైష్‌ల కట్టడి నుండి బయటికి వచ్చిన తరువాత ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తమ కార్యకలాపాలను నిర్వహించుటకొనుటకు కొంత అవకాశం లభించింది. అనగా కొంత వరకు స్వతంత్రము లభించింది. అందువలన తాయిఫ్ నగరానికి వెళ్ళి అక్కడి ప్రజలకు ఇస్లాం సందేశంను అందించాలని ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిర్ణయించుకున్నారు. తాయిఫ్ ఒక సుప్రసిద్ధ నగరము. మక్కాకు తూర్పు దక్షిణాన సుమారు 40 మైళ్ల దూరాన ఇది వున్నది. ఆ కాలములో బనూ సఖీఫ్ తెగస్తులు అక్కడ నివాసముండేవారు. కాబా ప్రత్యేకతను ప్రక్కన పెట్టినచో తాయిఫ్ నగరము మక్కాకు పోటీగా వుండేది. ఇందులో చాలా పలుకుబడిన వ్యక్తులు, గొప్ప గొప్ప ధనికులు నివాసముండేవారు. తాయిఫ్ నగర ప్రాముఖ్యతను మక్కా వాసులు కూడ స్వయంగా ఒప్పుకొనేవారు. మక్కా వాసుల ఈ మాటను పవిత్ర ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ తఆలా ఇట్లు ప్రస్తావించెను. لَوْلَا نُزِّلَ هٰذَا الْقُرْاٰنُ عَلٰى رَجُلٍ مِّنَ الْقَرْيَتَيْنِ عَظِيْمٍ (అజ్జుఖ్‌రుఫ్: 32)

అనగా ఈ ఖుర్‌ఆన్ దైవ గ్రంథమైనచో సుప్రసిద్ధమైన ఈ రెండు పురములలోని ఏ ఒక్క గొప్పవానిపై ఎందుకు అవతరించలేదు?. మొత్తానికి 10 షవ్వాల్ నబ్వీ సం॥లో ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం తాయిఫ్ పర్యటించిరి. కొన్ని కథనముల ప్రకారము వారు ఒంటరిగానే వెళ్లిరి. కాని మరి కొన్ని కథనముల ప్రకారము జైద్ బిన్ హార్స(రజి) కూడ వెంట ఉన్నట్లు గలదు. అక్కడికి చేరుకున్న తర్వాత వారక్కడ పది రోజులు బస చేసిరి. నగరములోని చాలా మంది నాయకులతో వ్యక్తిగతంగా భేటి అయిరి. కాని మక్కా వలె ఈ నగరమునకు కూడ ఆ సమయంలో ఇస్లాంను స్వీకరించే అదృష్టము లేకుండెను. అందుకని అందరు నిరాకరించడమే కాక ఎగతాళి కూడ చేసిరి. అలా చివరికి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తాయిఫ్ అగ్ర నాయకుడు అబ్ద్ యాలైల్ వద్దకు వెళ్ళి ఇస్లాం సందేశమందించిరి. హదీస్‌లలో ఇబ్నే అబ్ద్ యాలైల్ అని కూడ వచ్చును. కాని అతడు కూడ స్పష్టంగా తిరస్కరించడమే కాక అవహేళన చేసెను. ఆపై హుజూర్ (స)తో "ఒకవేళ నీవు సత్యవంతుడవే అయినాచో నీతో సంభాషించే స్థాయికి చెందినవాడను నేను కాదు, ఒకవేళ అసత్యవంతుడవే అయినచో నీతో సంభాషించడం వ్యర్థమే అవుతుంది. అందుకు ఎలాంటి ప్రయోజనం చేకూరదు." అని ఎంతో గర్వముతో మాట్లాడెను. అనంతరం హుజూర్ (స) సంభాషణలకు నగరపు యువకులు ఎక్కడ ఆకర్షితులవుతారో అనే భయంతో అతడు హుజూర్ (స)తో " వెంటనే ఈ నగరమును విడిచి వెళ్ళుము, ఎందుకనగా ఈ నగరములో నీ సంభాషణలను వినుటకు ఎవరు కూడ సిద్ధముగా లేరు" అని కూడ కఠినముగా సంభాషించెను. ఆపై ఆ దుష్టుడు నగరములోని దుర్మార్గులైన యువకులను వారిపై ఉసిగొల్పెను. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం నగరము నుండి బయటికి రాగానే ఆ దుర్మార్గులు అల్లరి చేస్తూ, హుజూర్ (స) వెంటపడి వారిపై రాళ్లను విసరడం మొదలు పెట్టిరి. తద్వారా హుజూర్ (స) శరీర మంతయు రక్తసిక్తమయ్యెను. మొదటి కథనములో ఈ విధముగా గలదు. హ్రజత్ జైద్ బిన్ హార్స (రజి) కూడ ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వెంట యుండిరి. కావున వారు (రజి) ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై రాళ్ళు పడకుండా రాళ్లను అడ్డుకొంటున్న సమయంలో హ్రజత్ జైద్ బిన్ హార్స తలపై కూడ రాళ్లు పడెను. మూడు మైళ్ల వరకు ఆ దుర్మార్గులు హుజూర్ (స)ను వెంబడిస్తూ, దూషించుచు, రాళ్లు విసిరిరి.

తాయిఫ్ నుండి మూడు మైళ్ల దూరాన మక్కా నాయకుడైన ఉత్బ బిన్ రబీఅ తోట ఒకటుండెను. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ తోటలోకి ఆశ్రయము తీసుకొనిరి. ఆ దుర్మార్గులు వెంబడిస్తూ, వెంబడిస్తూ అలసిపోయి తిరిగి తాయిఫ్ నగరానికి వెళ్లిపోయిరి. అక్కడ నీడలో నిలబడి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ తఆలాతో ఇట్లు దుఆ చేసిరి. అల్లాహుమ్మ ఇలైక అస్‌కూ జుఅఫ ఖువ్వతీ వ ఖిల్లత హీలతీ వ హవానీ

అలన్నాసి. అల్లాహుమ్మ యా అర్హమ ర్రాహిమీన అంత రబ్బుల్ ముస్తజ్అఫీన వ అంత రబ్బి. ఓ నా అల్లాహ్! నేను నా బలహీనత, ప్రణాళిక లోపము, ప్రజల ఎదురుదాడి వలన నా శక్తిహీనతను నీకు తెలుపుచున్నాను. ఓ నా అల్లాహ్! నీవు అందరి కంటే ఎక్కువ కరుణించువాడవు, బలహీనులు, దిక్కులేని వారికి నీవే దిక్కు, రక్షకుడవు. నీవే నా పోషకునువి. నేను నీ వైభవ కాంతిలో శరణు వేడుకుంటున్నాను. ఎందుకనగా నీవే అంధకారములను దూరము చేయువాడవు, నీవే ఇహపరలోకములో శుభములకు వారసులను చేస్తావు.

అత్బ, షైబా అప్పుడు ఆ తోటలోనే వుండిరి. వారు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఆ స్థితిలో చూచి దూరపు లేదా దగ్గరి బంధుత్వము వలన లేదా తమ కులానికి చెందిన వారనే భావన వలన లేదా తెలియని ఏదో ఒక కారణంతో తమ వద్ద నున్న అద్దాస్ అను నామము గల ఒక క్రైస్తవ బానిస ద్వారా ఒక పల్లెములో కొన్ని ద్రాక్ష ఫలములు హుజూర్ (స) కొరకు పంపించిరి. హుజూర్ (స) ఆ ద్రాక్ష ఫలములను తీసుకుంటూ, నీవు ఏ దేశానికి చెందినవాడవు?, ఏ మతమును నీవు అనుసరించుచున్నావు? అని అద్దాస్‌నుద్దేశించి అడిగిరి. అందుకు అద్దాస్ "నేను నైన్వా దేశస్తుడను, క్రైస్తవ మతస్థుడను" అని సమాధానమిచ్చెను. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం "అల్లాహ్ తఆలా సత్యదాసుడైన మత్తై కుమారుడు యూనుస్ యూనుస్ దేశమా?" అని అద్దాస్‌ను మరల అడుగగా, అతడు "అవును" అని సమాధానమిస్తూ, మీకు యూనుస్ జీవితము గురించి ఎలా తెలుసు? అని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తిరిగి ప్రశ్నించిరి. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం "అతడు నా సోదరుడు. ఎందుకనగా అతడు కూడ దైవ ప్రవక్తయే. నేను కూడ దైవ ప్రకవ్తనే అని సమాధానమిస్తూ, అనంతరం హుజూర్ (స) అద్దాస్‌కు ఇస్లాం సందేశమందించిరి. దీని ప్రభావము అతనిపై పడగా అతడు ముందుకు వచ్చి వినమ్రతాపూర్వకంగా వారు సల్లల్లాహు అలైహి వసల్లం హస్తములను ముద్దాడెను. ఈ దృశ్యమును దూరముగా నిలిచి వున్న అత్బ, షైబా కూడ తిలకించిరి. అద్దాస్ తిరిగి వారి వద్దకు చేరుకున్నప్పుడు వారు అద్దాస్‌తో "నీవు ఎందుకని అతని చేతులను ముద్దు పెట్టుకున్నావు?. ఈ వ్యక్తి నిన్ను నీ మతము నుండి దూరం చేయును. వాస్తవానికి నీ ధర్మము అతని ధర్మము కంటే ఉత్తమమైనది." అని అనిరి.

ఆ తరువాత కొంత సమయం వరకు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ తోటలోనే విశ్రాంతి తీసుకున్నారు. ఆపై అక్కడి నుండి మక్కాకు కొద్ది దూరంలో ఉన్నటువంటి నఖ్లా ప్రాంతానికి చేరుకొని అక్కడ కూడ కొన్ని రోజుల వరకు బస చేసిరి. ఆ తరువాత నఖ్లా ప్రాంతం నుండి బయలుదేరి హిరా పర్వతమునకు చేరుకొనిరి. తాయిఫ్ నగర ప్రయత్నం బహిరంగముగా విఫలమైనందున మక్కా వారు వారి దుశ్చర్యలలో హద్దులు మీరి పోవచ్చుననే సంశయంతో హుజూర్ (స) ముత్అమ్ బిన్ అద్దికి " నేను మక్కాలో ప్రవేశించుచున్నాను, నీవు నా కార్యనిర్వాహనలో నాకు సహాయం అందించగలవా?" అని కబురు పంపిరి. ముత్అమ్ బిన్ అద్ది అవిశ్వాసుడైనప్పటికి అతని తత్వంతో మంచితనం ఉన్నది. పైగా ఇలాంటి పరిస్థితులలో ఒకరు సహాయంను కోరగా వారికి సహాయం చేయకుండ తిరస్కరించడం అనునది అరబ్ సాంప్రదాయానికి పూర్తి విరుద్ధం. మొత్తానికి అరబ్‌లలో ఆ మూర్ఖత్వపు కాలంలో కూడ వారిలో ఇలాంటి కొన్ని సుగుణాలు కనిపించేవి. అందుకని అతడు తన కుమారులను, బంధువులను తీసుకొని కాబ వద్ద ఆయుధాలతో నిలబడి, " మీరు మక్కాలోకి ప్రవేశించండి, మేము మీకు పూర్తి రక్షణను అందించెదము" అని కబురు పంపించారు. ఫలితముగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాలోకి ప్రవేశించి కాబా చుట్టు ప్రదక్షణలు చేసిరి. అక్కడి నుండి ముత్అమ్ బిన్ అద్ది మరియు అతని బంధువు మిత్రుల రక్షణ కవచంలో క్షేమముగా తమ గృహములోకి ప్రవేశించిరి. మార్గ మధ్యలో అబూజహల్ ఆ దృశ్యంను చూసి ఆశ్చర్యముతో ముత్అమ్ బిన్ అద్దితో " నీవు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంకు కేవలం అభయం కల్పించావా? లేక వారిశిష్యరికంలో చేరిపోయావా? ." అని ప్రశ్నించెను. అందుకు ముత్అమ్ "నేను కేవలం అభయంను కల్పించాను, వారి శిష్యరికంలో చేరలేదు" అని సమాధానమిచ్చెను. అప్పుడు అబూజహల్ "అలాగైనచో మంచిది." అనుకుంటూ అక్కడి నుండి వెళ్ళిపోయెను. మొత్తానికి ముత్అమ్ అవిశ్వాస స్థితిలోనే మృతి చెందెను.

(సీరత్ ఖాతమున్నబీయ్యాన్ సంపుటి 181-183, హజ్రత్ సాహెబ్జాదాహ్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి)ఎం.ఏ )

మొత్తానికి అతడొక పుణ్యకార్యమును చేసెను. హజ్రత్ జైద్(రజి) ప్రస్థానము చేసి మదీనా చేరుకున్నప్పుడు వారు (రజి) హజ్రత్ కుల్సూమ్ బిన్ హిదమ్ (రజి) గృహములో బస చేసినారు. మరి కొన్ని కథనాలలో మాత్రం వారు (రజి) హజ్రత్ సఅద్ బిన్ ఖైసమా(రజి) గృహములో బస చేసినట్లు ప్రస్తావన గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని హజ్రత్ ఉసైద్ బిన్ హజీర్‌నకు సోదరులుగా చేసిరి. మరి కొన్ని కథనాల ప్రకారం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వాజ్రత్ జైద్ (రజి)ను మరియు హజ్రత్ హంజ(రజి)కు సోదరులుగా చేసిరి. అందుకే ఉహద్ రోజున యుద్ధములో హజ్రత్ హంజ(రజి) హజ్రత్ జైద్ పక్షమున వసియ్యత్ చేసిరి.

(అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 6, హంజ బిన్ అబ్దుల్ ముతల్లిబ్, (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్, )

ఈ విషయము గురించి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు సీరత్ ఖాతమున్న బియ్యాన్‌లో అదనంగా ఇలా వ్రాసిరి.

"మదీనాకు చేరుకున్న కొంత కాలము తర్వాత ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జైద్ బిన్ హార్సకు కొన్ని రూపాయలిచ్చి మక్కాకు పంపిరి. వారు(రజి) కొన్ని రోజులలోనే హుజూర్(స) కుటంబ సభ్యులను తీసుకొని క్షేమంగా మదీనా చేరుకొనిరి." (సీతర్ ఖాతమున్నబీయ్యాన్ పుట 269, హజ్రత్ సాహెబ్జాదాహ్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి) ఎం.ఏ)

హజ్రత్ బరాఅ (రజి) ఇలా ఉల్లేఖించిరి. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం జుల్ ఖాయిదా మాసంలో ఉమ్రా చేయాలని నిశ్చయించుకున్నారు. కాని మక్కావారు మాత్రం హుజూర్ (స) ను మక్కాలో ప్రవేశించకుండా అడ్డుకుట్టామని ప్రకటించారు. చివరికి హుజూర్ (స) వారితో " వచ్చే సంవత్సరము మక్కాకు ఉమ్రా చేయుటకు వచ్చెదమని, అక్కడ మూడు రోజులు బస చేస్తాము"అనే నిబంధనతో శాంతియుత ఒప్పందమును కుదుర్చుకొనిరి. ఒప్పంద పత్రమును వ్రాయునప్పుడు వారు " ఇవి ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అంగీకరించిన ఒప్పందములు" అని వ్రాయుచుండగా మక్కావారు " మేము ఈ పదాలను అంగీకరించము, ఒకవేళ వీరు (స) అల్లాహ్ ప్రవక్త అని మేము నమ్మినచో మేము ఎన్నడు వీరిని అడ్డుకునేవారము కాదు. మా దృష్టిలో వీరు కేవలం ముహమ్మద్(స) బిన్ అబ్దుల్లాహ్ మాత్రమే" అని అభ్యంతరం వ్యక్తం చేసిరి. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం " నేను అల్లాహ్ ప్రవక్తను మరియు ముహమ్మద్(స) బిన్ అబ్దుల్లాహ్‌ను." అని ప్రకటిస్తూ హుజూర్ (స) హజ్రత్ అలీ (రజి)తో " రసూలుల్లాహ్" అనే పదమును చెరిపివేయుమని తెల్పిరి. అందుకు హజ్రత్ అలీ (రజి) "నేను ఆ పదమును నా చేతులతో చెరిపివేయలేను. దేవుని ప్రమాణం అల్లాహ్ తాలా మీకు ప్రసాదించిన ఆ బిరుధును నేను చెరిపివేయలేను" అని విన్నవించుకొనిరి. అనగా రసూలుల్లాహ్ అనే పదమును. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీ (రజి)నుండి ఆ ఒప్పంద పత్రమును తీసుకొని , వారి(స)కి సరిగా వ్రాయరాకున్నను వారు "ఇవి ముహమ్మద్ (స) బిన్ అబ్దుల్లాహ్ అంగీకరించిన నిబంధనలు. మక్కాలోకి ఆయుధాలను తీసుకరాము, కేవలం ఖడ్గాలను వాటి సంచిలో పెట్టుకొని మాత్రమే తీసుకవచ్చెదము. తిరుగు ప్రయాణంలో ఎవరైన మాతో రావడానికి సిద్ధముగా ఉన్నప్పటికి వారిని మేము మక్కా నుండి తీసుకవెళ్ళము. అదే విధముగా మాలో నుండి ఎవరైన మక్కాలో నివసించాలని కోరుకున్నచో వారిని మక్కా నుండి బలవంతముగా తమ వెంట తీసుకవెళ్ళము.'' అని వ్రాసిరి మరియు వ్రాయించిరి. మొత్తానికి ఈ నిబంధనలను అనుసరించి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత సంవత్సరము మక్కాలో ప్రవేశించిరి. మూడు రోజుల వ్యవధి పూర్తి కాగానే ఖురైష్‌లు హజ్రత్ అలీ(రజి) వద్దకు వచ్చి వారితో " మీ మిత్రులకు (అనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను) ఇక్కడి నుండి వెళ్ళమని చెప్పుము. ఎందుకనగా నిబంధనల ప్రకారం మూడు రోజుల వ్యవధి పూర్తి అయింది. అని " విన్నవించుకొనిరి. ఆ విధముగా నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అక్కడి నుండి బయలుదేరినారు. హజ్రత్ హంజా (రజి) కుమార్తె ఉమారహ్ ఒక కథనములో వారి పేరు ఉమామ అని మరొక కథనములో వారి పేరు అమతుల్లాహ్ అని పేర్కొనడం జరిగింది. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వెంట ఓ పిన్నాన్న! ఓ పిన్నాన్న! అంటూ వస్తుండగా హజ్రత్ అలీ(రజి) వెనుదిరిగి వెళ్ళి ఆమెను ఎత్తుకొని ఆమే చేతిని ముద్దాడిరి. ఆపై హజ్రత్ ఫాతిమా అలైహా అస్సలామంతో " మీ పిన్నాన కుమార్తెను ఎత్తుకొనుము."

అని తెల్పగా హజ్రత్ ఫాతిమా అలైహ అస్సలాం ఆమెను తమ ఒంటెపై ఎక్కించుకొని ప్రయాణించ సాగిరి. ప్రయాణ మధ్యలో హజ్రత్ అలీ(రజి), హజ్రత్ జఅఫర్(రజి), హజ్రత్ జైద్ (రజి) ముగ్గురు హజ్రత్ హంజా(రజి) కుమార్తెను గూర్చి వాదించుకోసాగిరి. " ఈమే నా పిన్నాన్న కుమార్తె, కావున నేను తీసుకున్నాను" అని హజ్రత్ అలీ (రజి) వాదించ సాగిరి. "ఈమే నాకు కూడ పిన్నాన కుమార్తెయే అగును. పైగా ఆమే ఖాలా (తల్లి చెల్లలు) నా భార్యయే కదా" అని హజ్రత్ జఅఫర్ (రజి) వాదించసాగిరి. మరోవైపు హజ్రత్ జైద్ (రజి) " నా సోదరుడి కుమార్తె, ఎందుకనగా ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా మా ఇరువురి మధ్య సోదరత్వంను ఏర్పర్చిరి. కావున నా సోదరుడి కుమార్తె నా వద్దనే ఉండాలి." అని వాదించసాగిరి. చివరికి ఈ వాగ్వివాదం ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరగా హుజూర్ (స) ఆ కుమార్తె ఆమే ఖాల (తల్లి చెల్లలు/అక్కా) వద్దనే ఉండవలెను అని అనగా హజ్రత్ జఅఫర్ (రజి) వద్ద ఉండవలెని తీర్మాణం చెప్పిరి. ఎందుకనగా ఖాల (తల్లి చెల్లలు/ అక్కా) తల్లి స్థానమును కల్గి ఉంటుంది. మరల హుజూర్ (స) హజ్రత్ అలీ(రజి)తో నీవు నా వాడివి, నేను నీ వాడిని అని, హజ్రత్ జఅఫర్ (రజి)తో నీవు రూపంలో గుణగణాలలో నన్ను పోలినట్లు ఉంటావు అని, హజ్రత్ జైద్ (రజి)తో నీవు నా సోదరుడితో సమానం, నా మిత్రుడివి కూడ అని తెల్పిరి. అందుకు హజ్రత్ అలీ (రజి) హుజూర్ (స)తో మీరు హజ్రత్ హంజా (రజి) కుమార్తెను వివాహము చేసుకోవచ్చు కదా? అని అడిగిరి. అందుకు హుజూర్ (స) హజ్రత్ హంజా , నేను ఒకే తల్లి పాలు త్రాగినాము, కావున అతడు నా సోదరుడగును, అతని కుమార్తెకు నేను పిన్నాను అవుతాను. అని నిరాకరించిరి. ఈ కథనము బుఖారి లో గలదు, సీరత్ హల్బియాలో కూడ గలదు. (సహి బుఖారి, కితాబుల్ ముఘాజి బాబ్ ఉమ్రాతుల్ ఖజా, హదీస్ 4251) (సీరతుల్ హల్బియా సంపుటి 3, పుట 95, బాబ్ జికర్ ముఘాజి సల్లల్లాహు అలైహి వసల్లం ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2002).

హజ్రత్ జైద్ బిన్ హార్స(రజి) హజ్రత్ ఉమ్మె ఐమన్(రజి)ను వివాహ మాడిరి. ఉమ్మే ఐమన్ అసలు పేరు బర్కత కాగా, వారు తమ కుమారుడు ఐమన్ వలన ఉర్ఫ్ ఉమ్మె ఐమన్గా గుర్తింపు పొందిరి. వీరు ఎబిసీనియా దేశస్తురాలు. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తండ్రి అబ్దుల్లాహ్ సేవకురాలు. వారి మరణము తర్వాత హజ్రత్ ఆమ్న వద్ద ఉండేవారు. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం 6 సంIIల వయస్సులో ఉండగా హుజూర్ (స)తల్లి గారు హుజూర్(స)ను తీసుకొని తమ తల్లిగారింటికి మదీనా వెళ్ళినప్పుడు కూడ ఆ ప్రయాణంలో హజ్రత్ ఉమ్మే ఐమర్ (రజి) సేవకురాలిగా పాల్గొనిరి. బహుశ ఆ సమయంలో వారు చిన్నగా ఉండేవారు కావచ్చును. మదీనా నుండి తిరగి వస్తుండగా నేటి మస్జిద్-ఏ-నబ్వీ నుండి 5 మైళ్ళ దూరంలో ఉన్న అబ్వా ప్రాంతమునకు చేరుకోగానే హుజూర్ (స) తల్లి గారు హజ్రత్ ఆమ్న మృతి చెందిరి. మక్కా నుండి ప్రయాణమై వెళ్ళిన రెండు ఒంటెలపైనే ఆమె ఆ౦హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను తీసుకొని మక్కా చేరుకొనిరి. ప్రవక్తృత్వ ప్రకటన కంటే ముందు మక్కాలోనే ఉమ్మె ఐమన్ వివాహము ఉబైద్ బిన్ జైద్తో జరిగింది. అతడు కూడ ఒక ఎబిసీనియా బానిసయే. వారిరువురికి ఒక కుమారుడు జన్మించెను. ఆ బాలుని పేరు ఐమన్. హజ్రత్ ఐమన్(రజి) హునైన్ యుద్ధములో అమరులైరి. హజ్రత్ ఉమ్మె ఐమన్(రజి) భర్త మృతి చెందిన తర్వాత వారి వివాహము హజ్రత్ జైద్(రజి)తో జరిగింది. ఉమ్మె ఐమన్(రజి) హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ఎంతో ఆప్యాయతగా వ్యవహరించేవారని, వారికి సేవలందించేవారని మరో కథనములో గలదు. కావున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని గూర్చి" స్వర్గానికి అర్హులైన మహిళతో వివాహము చేసుకొని ఆనందం పొందాలని ఆశించూ వ్యక్తి ఉమ్మె ఐమన్ను వివాహము చేసుకోవలెనని" సూచించిరి. కావున అప్పుడు హజ్రత్ జైద్(రజి) బిన్ హార్స వారిని వివామము చేసుకొనిరి. అలా ఆ దంపతులకు హజ్రత్ ఉసామా జన్మించిరి. హజ్రత్ ఉమ్మె ఐమన్ ముస్లిములతో కలిసి ఎబిసీనియా వైపు ప్రస్థానము చేసిరి. ప్రస్థానము తర్వాత అక్కడి నుండి మదీనాకు తిరిగి వచ్చిరి. ఉహద్ యుద్ధములో పాల్గొనిరి. ఆ యుద్ధములో వారు క్షతగాత్రులకు నీళ్ల త్రాగించేవారు, గాయాలకు పట్టి వేసేవారు. ఖైబర్ యుద్ధములో కూడ పాల్గొను అవకాశం వారికి లభించినది. 23 హిజ్రి సంIIలో హజ్రత్ ఉమర్ రజి. అమరులైనప్పుడు హజ్రత్ ఉమ్మె ఐమన్ చాలా రోధించిరి. ఎందుకు ఏడ్చుచున్నావని ప్రజలు ప్రశ్నించగా హజ్రత్ ఉమర్ అమరులైనందున ఇస్లాం బలహీనమైపోయిందని సమాధానమిచ్చిరి. హజ్రత్ ఉస్మాన్ ఖిలాఫత్ ఆరంభ కాలములో హజ్రత్ ఉమ్మె ఐమన్ మృతి చెందిరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 8, పుట 179-181, ఉమ్మే ఐమన్(రజి) సంపుటి 1, పుట 93-94, జికర్ వఫాతు ఆమ్న ఉమ్మే రసూలుల్లాహ్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 1990)(సీరత్ హల్బియత్ సంపుటి 1, పుట 77 బాబ్ వఫాతు వాలిదతు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2002).

హజ్రత్ జైద్ (రజి) వివాహం హజ్రత్ ఉమ్మే ఐమన్(రజి)తో జరిగిన విషయమును అనేక ఆధారాలతో హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి) ఎం.ఏ ఇలా పేర్కొన్నారు. దానిని నేను సంక్షిప్తముగా మీ ముందు ప్రస్తవించెదను. ఆ౦ హుజూర్ (స) తల్లిగారు మృతి చెందిన తరువాత ఒక సేవకురాలిగా ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు వారసత్వముగా లభించిన వారే ఈ ఉమ్మే ఐమాన్(రజి). హుజూర్ (స) యుక్త వయస్సులోకి వచ్చిన తరువాత వారి(రజ)కి స్వతంత్రము నిచ్చిరి. ఆపై ఉమ్మే ఐమాన్ పట్ల చాలా ఉపకార దృకృథంతో వ్యవహరించేవారు. తరువాత కాలంలో ఉమ్మే ఐమాన్ (రజి) వివాహం హుజూర్ (స) స్వతంత్ర బానిస అయినా హజ్రత్ జైద్ బిన్ హార్స (రజి)తో జరిగింది. వారి ఇరువురికి ఉసామ బిన్ జైద్(రజి) జన్మించెను. (సీరత్ ఖాతమున్నబీయ్యాన్ పుట 99, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి) ఎం.ఏ) ఆ తరువాత కాలంలో ఈ ఉసామ(రజి) అల్ హిబ్బు ఇబ్నుల్ హుబ్బ్ అనే బిరుధును కూడ పొందెను. అనగా ప్రియమైన వారి ప్రియమైన పుత్రుడు. (అల్ ఇస్తియాబ్ ఫి మఅరుఫతు స్సహాబ సంపుటి 1, పుట 75, ఉసామ బిన్ జైద్ ప్రచురణ దారుల్ జీల్ బెహరూత్ 1992).

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉమ్మే ఐమన్ను యా ఉమ్మ! అనగా ఓ నాతల్లి! అని పిలిచేవారు. కొన్ని సందర్భాలలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉమ్మేఐమన్ చూపిస్తూ హాజి బఖియ్యతు అహ్లుల్ బైఅతి అని సంభోదించేవారు. అనగా నా కుటుంబ సభ్యులలో వీరొక్కరే మిగిలి ఉన్నారు. మరి కొన్ని కథనాలలో ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉమ్మే ఐమాన్ (రజి) గూర్చి ఉమ్మే ఐమాన్ ఉమ్మి బఅద ఉమ్మి అని ప్రస్తావించేవారు. అనగా ఉమ్మే ఐమాన్ (రజి) నాకు జన్మనిచ్చిన తల్లి తరువాత తల్లి వంటిది అని అర్థం. హుజూర్ (స) ఉమ్మే ఐమాన్ (రజి)ను పరామర్శించ దానికి తరుచుగా వారి ఇంటికి వెళ్ళేవారు. (తారీకే తిబ్రీ, సంపుటి 13, పుట 375, .....దారుల్ ఫికర్ బెహరూత్ 2002) (ఉసదుల్ ఘాబా సంపుటి 7, పుట 291, ఉమ్మే ఐమాన్(రజి) మౌలతురసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2008).

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజియల్లాహు తఆలా అన్హు ఇట్లు ఉల్లేఖించిరి. ముహాజిర్లు మక్కా నుండి మదీనాకు వచ్చినప్పుడు వారి వద్ద ఏమియును లేకుండెను. కాని అన్సార్ మాత్రం ఆస్థి పాస్తులు కలిగివుండేవారు. కావున అన్సారులు తామే స్వయముగా వ్యవసాయము చేసుకుంటూ ప్రతి సంవత్సరం తమ తోటలో వచ్చిన ఫలములో భాగమును ఇస్తామని ముహాజిర్లతో ఒప్పందము కుదుర్చుకొనిరి. అనగా తోటలో భాగాన్ని ఇచ్చేదరు, లాభాలను ఇచ్చెదరు. కాని ఆ తోటలో ముహాజిర్లు పని చేయకూడదు, అన్సారులే పనులు చేసుకుందురు. హజ్రత్ అనస్ (రజి) తల్లి పేరు హజ్రత్ ఉమ్మేసలీమ్(రజి). వీరు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబి తల్హాకు కూడ తల్లియే అగును. హజ్రత్ అనస్ (రజి) తల్లి గారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు కొన్ని ఖర్జూరపు వృక్షములు బహుమతిగా ఇవ్వగా, నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ఖర్జూరపు వృక్షములను హజ్రత్ ఉసామా బిన్ జైద్ తల్లి గారైన హజ్రత్ ఉమ్మె ఐమన్కు బహుమతిగా ఇచ్చిరి. ఇబ్నే షహాబ్ ఇలా ఉల్లేఖించిరి. హజ్రత్ అనస్ బిన్ మాలిక్ (రజి) నాకు ఇలా తెల్పిరి. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఖైబర్ యుద్ధము నుండి తిరిగి మదీనాకు వచ్చిన తర్వాత అన్సార్ల కానుకలను ముహాజిర్లు తిరిగి వారికి ఇచ్చివేసిరి. ఈ యుద్ధము తరువాత ముహాజిర్లకు కూడ కొన్ని ఆస్థిపాస్తులు ఏర్పడ్డాయి. ఈ క్రమంలోనే నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం కూడ హజ్రత్ అనస్ తల్లికి వారి ఖర్జూర వృక్షములను వారికి తిరిగి ఇచ్చివేసిరి. వాటి బదులు ఉమ్మె ఐమన్కు హుజూర్ (స) తమ తోటలోని కొన్ని వృక్షములను కానుకగా ఇచ్చిరి. (సహి బుఖారి, కితాబుల్ హిబతు బాబ్ ఫజలుల్ మునిహతు హదీస్ 2630)

బుఖారికి చెందిన మరొక కథనములో ఈ విషయము ఇంకా స్పష్టముగా తెలుస్తుంది. హజ్రత్ అనస్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు కొందరు అనుచరులు వారి వారి ఖర్జూర తోటలో నుండి కొన్ని వృక్షాలను ప్రత్యేకించేవారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖురైజా మరియు నజీర్ ప్రాంతాలపై విజయం సాధించినప్పుడు హుజూర్ (స) ఆయా వృక్షాల అవసరం లేకుండెను. అందుకని మా కుటుంబ పెద్దలు నాతో నీవు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వెళ్ళి వారి(స)కు అవసరం లేని ఖర్జూర వృక్షాలను తిరిగి ఇచ్చివేయమని అడుగుమని నన్ను హుజూర్ (స) వద్దకు పంపిరి. వాస్తవానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ వృక్షాలను ఉమ్మే ఐమాన్‌కు కానుకగా ఇచ్చిరి. కావున ఉమ్మే ఐమాన్‌కు ఈ విషయం తెలియగానే వారు నా వద్దకు వచ్చి నా మెడలో దుప్పటి వేసి, ఆ దుప్పటితో నన్ను గట్టిగా పట్టుకొని నేను ఆ వృక్షాలను ఎన్నటికి తిరిగి ఇవ్వను అని తెగేసి చెప్పినది. ఆ పదాలు ఇలా గలవు. అతడు తప్ప మరే ఆరాధ్యదైవం లేనట్టి దేవుని పై ప్రమాణం చేసి చెబుతున్నాను. నీకు ఈ వృక్షములు ఎన్నటికి తిరిగి ఇవ్వను, ఎందుకనగా ఈ వృక్షాలను నాకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కానుకగా ఇచ్చిరి. బహుశ ఇలాంటి పదాలే అయి ఉండవచ్చును. అందుకు నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఉమ్మే ఐమాన్‌తో ఏం పర్వాలేదు, నీవు ఆ వృక్షాలను తిరిగి ఇచ్చివేయుము. అందుకు బదులుగా నేను నీకు ఇతర వృక్షములను కానుకగా ఇచ్చెదను అని సమాధానమిచ్చిరి. నీకు ఎన్ని వృక్షాలను నేను కానుకగా ఇచ్చానో అంత కంటే కొన్ని ఎక్కువ వృక్షాలనే ఇతర ప్రాంతములో కానుకగా ఇస్తానని కూడ తెల్పిరి. అయినా కూడ ఉమ్మే ఐమాన్ వాటిని  తిరిగి ఇచ్చుటకు సిద్ధముగా లేకుండెను. దేవుని ప్రమాణం! నేను వాటిని తిరిగి ఇవ్వను అని పట్టుదలతో కూర్చొని యుండెను. హజ్రత్ అనస్ (రజి) ఇలా తెల్పిరి. బహుశ నాకు  తెలిసినంత వరకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉమ్మే ఐమాన్‌కు 10 రెట్లు ఎక్కువ ఖర్జూర వృక్షములను కానుకగా ఇచ్చినారు. ఇంచు మించు ఇలాంటి పదాలనే వాడి యున్నారు. (సహి బుఖారి కితాబుల్ ముఘాజి, బాబ్ మర్జిఉ అన్నబియ్యా సల్లల్లాహు అలైహి వసల్లం.... హదీస్ 4120). నేను నీకు పది రెట్లు ఎక్కువగా ఇస్తాను అని భరోస ఇచ్చాక, ఉమ్మే ఐమాన్ ఆ ఖర్జూర వృక్షాలను తిరిగి ఇచ్చివేసిరి.

ఒక కథనము ప్రకారము హజ్రత్ ఉమ్మే ఐమన్ నడుచుకొంటూ మదీనాకు ప్రస్థానము చేయుచుండగా వారికి తీవ్ర దాహమయ్యెను. ఆమె చాలా పుణ్యస్తురాలు. అల్లాహ్ తఆలాతో వారికి చాలా ప్రత్యేక బంధముండెను. అప్పుడు వారి వద్ద నీళ్లు లేకుండెను. ఎండ చాలా ఎక్కువగా వుండెను. వారు తమ తలపై ఏదో ఒక పిలుపు విని, పైకి చూడగా వారికి“ ఆకాశము నుండి కుండ వలె ఒక పాత్ర క్రిందికి వచ్చినట్లు, దాని నుండి శుభ్రమైన నీటి చుక్కలు పడుచున్నట్లు ” కనిపించెను. అలా వారు ఆ నీటిని త్రాగి, తమ దాహమును తీర్చుకొనిరి. అనంతరం నాకెన్నడు దాహము కలగలేదు, ఉపవాసములో కూడ నాకు దాహమేర్పడేది కాని నేను దాహముతో వుండేదానిని కాదని వారు చెప్తుండేవారు.

బద్రి అనుచరులతో మహిళలకు కూడ అనుబంధము గలదు. ఆ మహిళల ప్రస్తావన కూడ కొందరు అనుచరుల ప్రస్తావనలో ప్రస్తావించడం జరుగుతుంది. తద్వారా ఆ మహిళల ఉన్నత స్థాయి కూడ మనందరికి తెలియవచ్చును. అందుకే నేను వారిని కూడ వీరితో ప్రస్తావిస్తుంటాను.

హజ్రత్ ఉమ్మే ఐమన్ కొద్దిగా నత్తితో మాట్లాడేవారు. వారు ఎవరినైనా సందర్శించినప్పుడు సలాముల్లాహి అలైకుం అనుటకు బదులుగా (ముందుగా సలాముల్లాహి అలైకుం అని అనేవారు) సలామున్ లా అలైకుం అని అనేవారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి సలాముల్లాహ్ అలైకమ్ బదులు సలామున్ అలైకుమ్ లేదా అస్సలాము అలైకుమ్ అనాలని సూచించిరి. నేడు కూడ అదే సాంప్రదాయముగా కొనసాగుచున్నది.

హజ్రత్ ఆయిషా (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. ఒకరోజు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నీళ్ళు త్రాగుచుండగా ఉమ్మే ఐమాన్ హుజూర్ (స) వద్ద ఉన్నారు. కావున వారు ఓ రసూలుల్లాహ్! నాకు కూడ మంచి నీళ్ళు ఇవ్వము అని అడిగినది. అందుకు నేను ఉమ్మే ఐమాన్‌తో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను మంచి నీళ్ళు త్రాగించమని నీవు ఇలా అడుగ వచ్చునా? అని ప్రశ్నించాను. అందుకు ఆమే నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అధికముగా సేవ చేయలేదా? అని ఆశ్చర్యమును వ్యక్త పర్చిరి. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నీవు సత్యమును పలికితివి. అని అనుచూ వారికి మంచి నీళ్ళు అందించిరి. (సీరత్ హల్బియ, సంపుటి 1, పుట 77-78, వఫాతు వాలిదతు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002)

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించినప్పుడు హజ్రత్ ఉమ్మే ఐమాన్ (రజి) చాలా అధికముగా రోధించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు మీరు ఎందుకు అంతగా రోధిస్తున్నారు? అని వారిని ప్రశ్నించగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించేదరు అనే విషయం నాకు కూడ తెలుసు. కాని ఇకపై దైవవాణి అవతరణ నిలిచిపోయిందనే బాధతో నేను రోధిస్తున్నాను అని సమాధానమిచ్చిరి. (ఉసదుల్ ఘాబా, సంపుటి 7, పుట 291, ఉమ్మే ఐమాన్(రజి) మౌలతు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2008).

అనగా హుజూర్ (స) మృతి చెందినందున కూడ బాధ ఉన్నది కాని ప్రతిరోజు క్రొత్త క్రొత్త దైవవాణి అందే పరంపర ఇకపై నిలిచిపోయినది అనే బాధతో రోధించసాగిరి.

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ ఇట్లు తెలిపిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన తర్వాత ఒకసారి హజ్రత్ అబూబకర్ (రజి) రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పలకరించే విధంగా హజ్రత్ ఉమ్మే ఐమన్‌ను పలకరించేందుకు మాతో రమ్ము అని హజ్రత్ ఉమర్ (రజి)తో అనిరి. మేమందరం  వారి వద్దకు చేరుకోగా వారు ఏడ్వడం మొదలు పెట్టిరి. అందుకు వారు ఇరువురు “అల్లాహ్ వద్ద నున్నది అతని ప్రవక్తకు మేలైనప్పుడు మీరెందుకు ఏడుస్తున్నారు” అని ఉమ్మే ఐమన్‌ను ప్రశ్నించిరి. అందుకు వారు (రజి) అల్లాహ్ వద్ద ఉన్నది అతని ప్రవక్తకు మేలైనదనే విషయం నాకు కూడ తెలుసు. నేను తెల్పినట్లుగా వారు కూడ ఉన్నత స్థాయి పుణ్యాత్మురాలు. ఇప్పుడు ఆకాశము నుండి దైవవాణి అవతరణ నిలిచిపోయినదని నేను ఏడ్చుచున్నాను అని ఆమె బదులిచ్చెను. ఆమె వారిద్దరిని కూడ ఇలా ఏడ్పించిరి. కావున వారు ఏడ్చిరి. (సహి ముస్లిం కితాబుల్ ఫజాయిలుస్సహాబ, బాబ్ మిన్ ఫజాయిల్ ఉమ్మే ఐమన్ హదీస్ 2454).

హజ్రత్ ఉసామా(రజి)మరియు హజ్రత్ జైద్ (రజి)ల రూపు రేఖలలో చాలా వ్యత్యాసం గలదు. అందుకు గల కారణం ఉసామా(రజి) తల్లి ఎబిసీనియాకు చెందినవారు కావడం. ఆఫ్రికాకు చెందినవారు, హజ్రత్ జైద్ (రజి) మరో ప్రాంతానికి చెందినవారు. అందువలనే తండ్రి కుమారుల రూపురేఖలలో చాలా వ్యత్యాసం గలదు. తల్లి రూపు రేఖలు చాలా వచ్చాయి. అందుకోసం కొందరు హజ్రత్ ఉసామా(రజి) వంశపారంపర్యంపై ఆరోపణలు చేస్తూంటారు. ఉసామా (రజి) హజ్రత్ జైద్ (రజి) కుమారుడు కాదని ఆరోపణలు చేసేవారు. అనగా అలా సరధాగా ఆటపట్టించేవారు. దాంభికులు కూడ ఆట ఈ విషయంలో ఆరోపణలు చేసేవారు. ఈ విషయమును గూర్చి తెల్పుచూ హజ్రత్ ఆయిషా (రజి) ఇట్లనిరి. ఒక రోజు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి

**హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఉపదేశములు**

“మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు.”

(ఖుత్బా జుమా 1 జనవరి 216)

**దుఆ ఆశించువారు: *Darga sb, jamat  Ahmadiyya Vizag (A.P)***

**ఇమామ్ వాఖ్యములు**

**“ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాధించరు”**

**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)**

**దుఆ ఆశించువారు: *Mahmood Ahmad Babu sb,  Ameer Zila, Mahaboob Nagar, (Telangana)***

వసల్లం నా వద్దకు వచ్చారు. ఆ సమయంలో హుజూర్ (స) చాలా సంతోషంగా ఉన్నారు. కావున నాతో ఇట్లనిరి. ఆయిషా! ఇప్పుడే ముజజ్జిజ్, ముదల్లిజ్ నా వద్దకు వచ్చారు. వారు హజ్రత్ జైద్(రజి)ను మరియు హజ్రత్ ఉసామాను (రజి) ఒక దుప్పటి కప్పుకొని ఉండడాన్ని చూశారు. బహుశా ఎండ నుండి కాపాడుకోవడానికైె ఉండాలి లేదా వర్షం నుండి కాపాడుకోవడానికైనా ఉండాలి. మొత్తానికి వారు ఇరువురు ఒకే దుప్పటిని కప్పుకొని కూర్చున్నారు. వారి తలలు గాని ముఖము గాని ఏమి కనబడడం లేదు. కాని వారి ఇరువురి పాదాలు మాత్రము బయటికి కనబడుచుండెను. కేవలం పాదాలు మాత్రమే బయటికి కనబడుచుండెను. కావున ఆ పాదాలను ఆ ఇరువురు వ్యక్తులు చూసి ఈ రెండు పాదాలు ఒకదానితో ఒకటి పోలియున్నవి తెల్పిరి. అనగా ఇద్దరి పాదాలు ఒకే విధముగా ఉండెను. కావున హజ్రత్ ఉసామా(రజి)పై చేయు ఆరోపణలు అసత్యమని నిరూపితమైనదని హుజూర్ (స) సంతోషపడిరి. ఎందుకనగా వీరు ఆనవాళ్ళు చూసి గుర్తుపట్టడంలో చాలా నైపుణ్యం గల వారు, ఆరితేరినవారు. ఇలా ఇతరులు కూడ ఆనవాళ్ళను చూసి గుర్తుపట్టి సాక్ష్యముగా నిలిచారు. (సహి బుఖారి, కితాబుల్ అల్ ఫరాయిజ్, బాబ్ అల్ ఖాయిఫ్ హదీస్ 6771).(ఫతహుల్ బారి షరహ్, సహి బుఖారి కితాబుల్ ఫరాయిజ్ హదీస్ 6771, సంపుటి 2, పుట 58, ప్రచురణ దారుర్రియాన్ లిత్తరాసుల్ ఖాహిర 1987).

అరబ్ ప్రపంచములో ఈ పద్ధతిని ఒక ఖచ్చితమైన అంశంగా భావించే వారు. అలా ఎవరు లేరు. అయినా కూడ ప్రపంచీకులు నోర్లు మూయించుటకు, దాంభికుల నోర్లు మూయించుటకు ఒక ఆధారం లభించింది. ఆ ఆధారము పట్ల ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చాలా సంతోషపడిరి.

హజ్రత్ జైద్(రజి) నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం స్వతంత్ర బానిసయే కాకుండా, దత్తత తీసుకున్న కుమారులు కూడ. అంతకు మించి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ జైద్ వివాహం హజ్రత్ జైనబ్ బిన్తె జహష్‌తో జరిపించిరి. కాని ఈ వివాహము చాలా కాలము వరకు నిలువలేదు. హజ్రత్ జైద్ (రజి) హజ్రత్ జైనబ్(రజి)కు విడాకులిచ్చిరి. అనంతరం ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ జైనబ్ బిన్తె జహష్‌ను వివాహము చేసుకొనిరి.

అనేక ఆధారాలను సేకరించి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి) సీరత్ ఖాతమున్నబియ్యీన్‌లో ఈ అంశంను గూర్చి వివరములు తెలుపుచు ఇలా వ్రాసినారు. ప్రస్థానం జరిగిన 5వ సంవత్సరములో బని ముస్తలిఖ్ యుద్ధానికి కొన్ని రోజుల ముందు అనగా షఅబాన్ 5హిజ్రిలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వలస్లం హజ్రత్ జైనబ్ బిన్త్ హజష్‌ను వివాహమాడిరి. హజ్రత్ జైనబ్ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మేనత్త (తండ్రి సోదరి) అమీమ బిన్తె అబ్దుల్ ముత్తలిబ్ కుమార్తె. చాలా పుణ్యస్తురాలు, ధర్మబద్ధత కలిగివున్నను వారి స్వభావములో కొంత మేరకు వంశ వైభవ భావన కూడ యుండెడిది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిది కూడ ఆ వంశమే అయినా కూడ వారిలో ఇలాంటి ఆలోచనలు ఏమాత్రం ఉండేవి కావు. ఆం కుటుంబ జీవన శైలి ద్వారా సమాజంలో గౌరవ మర్యాదలు కలుగుతాయని మాత్రమే హుజూర్ (స) నమ్మేవారు. నిజమైన గౌరవ మర్యాదలు, ఒక వ్యక్తిలోని స్వీయ ప్రత్యేకత, నిష్టాపరత, పవిత్రత పైనే ఆధారపడి ఉంటాయి అని కూడ హుజూర్ (స) అభిమతం. పవిత్ర ఖుర్ఆన్ కూడ ఈ విషయాన్నే ఈ విధముగా తెల్పుతుంది. ఇన్న అక్రమకుం ఇందల్లాహి అత్ఖాకుం (అల్ హుజ్రాత్: 14) అనగా ఓ మానవులారా! మీలో ఎక్కువ నిష్టాపరత గలవారే అధిక గౌరవానికి అర్హులగుదురు. ఈ కారణం చేతనే హుజూర్ (స) తమ సమీపబంధువు అనగా హజ్రత్ జైనబ్ బిన్త్ హజష్ వివాహం తమ స్వతంత్ర బానిస మరియు దత్త పుత్రుడైన జైద్ బిన్ హార్సతో జరిపించుటకు నిశ్చయించిరి. ముందుగా హజ్రత్ జైనబ్ (రజి) తమ వంశ ప్రతిష్టల దృష్ట్యా ఈ సంబంధం పట్ల విముఖత చూపలేదు. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆకాంక్షను చూసి చివరికి సముఖతను తెల్పినది. మొత్తానికి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కోరిక, ప్రతిపాదన మేరకు జైనబ్ వివాహము జైద్‌తో జరిగింది. జైనబ్ సాధ్యమైనంత వరకు ఎంతో వినమ్రతతో బంధమును కొనసాగించుటకు అన్ని విధాలుగా ప్రయత్నించిరి. కాని హజ్రత్ జైద్ మాత్రం "హజ్రత్ జైనబ్ నేనొక గొప్ప వంశస్తులరాలినని, ఆపై రసూలుల్లాహ్ సల్లల్లాహ్ అలైహి వసల్లంకు సమీప బంధువునని, జైద్ కేవలం ఒక స్వతంత్ర బానిసయేనని, అతడు నాకు సరైన జోడి కాదు అని లోలోన భావిస్తుంది" అనే ఆలోచనలు చేయసాగెను. మరోవైపు హజ్రత్ జైద్‌కు తన అల్ప స్థాయి గురించి తెలియని బాధ ఉండేది. ఆ అనుమానం నెమ్మది నెమ్మదిగా పెరిగి పెద్దదై వారి వైవాహిక జీవితంలో ఆనందం లేకుండ చేసెను. తద్వారా భార్యాభర్తల మధ్య వైరుధ్యమును పెంచెను. ఈ వైరుధ్యము తీవ్ర స్థాయికి చేరినప్పుడు జైద్ బిన్ హార్స స్వయంగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి జైనబ్ ప్రవర్తన పట్ల పిర్యాదు చేస్తూ విడాకులిచ్చుటకు అనుమతిని కోరెను. మరొక కథనములో దురుసుగా మాట్లాడుచున్నారని ఫిర్యాదు చేసి, అందుకే నేను ఆమెకు విడాకులిస్తున్నాని వేడుకొనరి. వీరి పరిస్థితిని తెలుసుకొనగానే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చాలా బాధ కల్గింది. అందుకని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బహుశా జైద్ తన వైపు నుండి ఈ బంధాన్ని నిలుపుటలో నిర్లక్ష్యం వహిస్తున్నారని భావించి, విడాకులు ఇవ్వకూడదని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పి, అల్లాహ్‌తో భయపడుము, ఏదో ఒక రకంగా అనుబంధము కొనసాగించమని నచ్చజెప్పిరి. అందుకు ప్రయత్నించమని ఆకాంక్షించిరి. పవిత్ర ఖుర్ఆన్‌లో కూడ హుజూర్ (స) సూచనలను ఈ విధముగా పదాలలో పొందుపర్చడం జరిగింది. అమ్‌సిక్ అలైక జౌజక వత్తఖిల్లాహ్ (అహ్జాబ్:38) ఓ జైద్! నీ భార్యకు విడాకులు ఇవ్వకుము. దైవభీతిని కల్గియుండుము. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా నచ్చజెప్పుటకు గల ముఖ్యకారణమేమనగా, అన్నిటికంటే ముందుగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం విడాకులను ఇష్టపడేవారు కాదు. కావున ఒక సందర్భములో ఆం హుజూర్ (స) ఇలా తెల్పిరి. అబ్‌ఘజుల్ అహ్‌లాలి ఇలల్లాహి అత్తలాఖ్. అనగా అని అనుమతించబడిన అంశాలలో విడాకులంటే దేవునికి ఇష్టంలేదు. అందుకే ఇస్లాం వైవాహిక జీవిత వైరుధ్యాలు అతి త్రీవస్థాయికి చేరిన సమయంలోనే విడాకులిచ్చుటకు అనుమతినిచ్చినది. రెండవ విషయమేమనగా హజ్రత్ ఇమామ్ హుసైన్ (రజి) కుమారుడైన ఇమాం జైనులాబిద్దీన్ అలీ బిన్ హుసైన్ కథనము ప్రకారము ఇలా గలదు. హజ్రత్ ఇమాం జహరి (రహ్మ) ఈ కథనమును చాలా ఆధారభరితమైనదిగా విశ్వసించిరి. "జైద్ బిన్ హార్స చివరికి జైనబ్(రజి)కు విడాకులు ఇచ్చును. ఆ తరువాత జైనబ్ మీ వివాహంలోకి వచ్చునని" ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ముందునుండే దైవవాణి అందినది. అందుకోసమే హుజూర్ (స) ఈ విషయంను తమ స్వీయ వ్యవహారముగా భావించి, వారి వ్యవహారముతో తమకు ఎలాంటి సంబంధం లేని విధముగా, వారి విడాకులలో తమ పాత్ర ఏమాత్రం ఉండకూడదని చాలా వరకు ప్రయత్నించారు. సాధ్యమైనంత వరకు వారు కలసి జీవించునంత కాలం జీవించునట్లుగా ప్రయత్నించేవారు. వారి బంధం కొనసాగాలని చాలా ప్రయత్నించారు. ఆ కారణం చేతనే హజ్రత్ జైద్ (రజి)కు పదే పదే విడాకులు ఇవ్వకుము, దైవభీతిని అనుసరించి నడుచుకొమ్ము, సాధ్యమైనంత వరకు కలసి జీవించుటకు ప్రయత్నించుము అని సూచించే వారు. పైగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు " ఒకవేళ జైద్






విడాకులు ఇచ్చిన తరువాత జైనబ్(రజి)తో ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వివాహం చేసుకున్నచో తమ దత్తపుత్రుని విడాకులు పొందిన భార్యతోనే వివాహం చేసుకున్నాడని ప్రజలు ఆరోపణలు చేయుదురు, అలా అనవసరముగా ఒక సమస్యలో చిక్కుకోవలసి వస్తుంది" అనే భయం కూడ లోలోన గలదు. కావున అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధముగా తెల్పుచున్నాడు. وَتُخْفِيْ فِيْ نَفْسِكَ مَا اللّٰهُ مُبْدِيْهِ وَتَخْشَى النَّاسَ وَاللّٰهُ اَحَقُّ اَنْ تَخْشَاهُ (అహ్‌జాబ్: 38). అనగా ఓ ప్రవక్త!, నీవు నీ మనస్సులో దాచుకున్న విషయాన్ని అల్లాహ్ తాలా స్వయముగా బహిర్గత మొనర్చెను..... وَتُخْفِيْ فِيْ نَفْسِكَ مَا اللّٰهُ దానిని అల్లాహ్ తాలా చివరికి బహిర్గత పర్చెను. నీవు కేవలం ప్రజలకు భయపడుచున్నావు. వాస్తవానికి అల్లాహ్‌కే భయపడాలి అనే విషయంలో అల్లాహ్ న్యాయముగా ఉన్నాడు.

మొత్తానికి ఆcహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జైద్(రజి)తో "నీవు దైవభీతిని పాటిస్తూ విడాకులు ఇవ్వకుము" అని నచ్చజెప్పిరి. హుజూర్ (స) ఉపదేశమును తుచ పాటించుచు జైద్ మౌనము దాల్చి అక్కడి నుండి వెళ్లిపోయిరి. కాని చెదిరిన మనసులు కలవడం కష్టమయ్యెను. వైరుధ్యము ఏర్పడెను. కావున కలసి కాపురం చేయడం కష్టతరమయ్యెను. ఎంత ప్రయత్నించిన వారి సంసార జీవితం కొనసాగలేదు. కావున కొంత కాలము తర్వాత జైద్(రజి) విడాకులిచ్చిరి. జైనబ్ విడాకుల వ్యవధి ముగిసిన తర్వాత వారి వివాహము గురించి హుజూర్ (స) స్వయంగా ఆమెను వివాహము చేసుకోవాలని ఆcహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు దైవవాణి అందెను. ఈ దైవాదేశములో చాలా వివేకముండెను. అదేమనగా జైనబ్ కూడ ఆనందించును. విడాకులు పొందిన స్త్రీని వివాహమాడుట దురాచారం కాదనే ఆలోచనలన ముస్లిములకు కలుగును. వారి అపోహలు తొలిగిపోవును. మరో ముఖ్య విషయమేమనగా హజ్రత్ జైద్ (రజి) ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దత్తత పుత్రుడు. కావున జైద్ విడాకులిచ్చిన స్త్రీని హుజూర్ (స) స్వయంగా వివాహము చేసుకోవడం వలన దత్తత పుత్రుడు ఎన్నడు కూడ కన్న కొడుకు కాడనే వాస్తవము, కన్న కుమారుడికి వర్తించే ఆదేశాలు దత్తపుత్రిడికి వర్తించవని, రాబోవు కాలంలో అరబ్‌ల దురాచార సంప్రాదాయాలు ముసల్మానులలో పూర్తిగా అంతమవుతాయని, అందుకు ఈ వివాహం ముసల్మానులపై ఆచారణాత్మక ప్రభావంను చూపునని భావించడం జరిగింది. కావున ఇస్లాం చరిత్రలోనే అత్యంత జాగ్రతగా పొందు పర్చబడు సత్య ఘట్టమును గూర్చి పవిత్ర ఖుర్ఆన్ ఈ విధముగా తెల్పినది. فَلَمَّا قَضٰى زَيْدٌ مِّنْهَا وَطَرًا زَوَّجْنٰكَهَا لِكَيْ لَا يَكُوْنَ عَلَى الْمُؤْمِنِيْنَ حَرَجٌ فِيْٓ اَزْوَاجِ اَدْعِيَاۗىِٕهِمْ اِذَا قَضَوْا مِنْهُنَّ وَطَرًا وَكَانَ اَمْرُ اللّٰهِ مَفْعُوْلًا (الاحزاب:38)
అనగా : కనుక జైద్ ఆమే (అనగా తన భార్య)తో తన సంబంధమును తెంచుకున్నప్పుడు మేము ఆమే వివాహం నీతో చేసితిమి. ఎందుకనగా విశాసుల దత్తపుత్రులు తమ భార్యలతో తమ సంబంధంను తెంచుకున్నప్పుడు (విడాకులిచ్చిన తరువాత వారితో వివాహమాడుటకు) వారికి ఎట్టి సంకోచము గాని, అభ్యంతరము గాని ఉండరాదని (ఇట్లు చేసితిమి) అల్లాహ్ తీర్మానము ఎట్టకేలకు పూర్తి అయి తీరును.

మొత్తానికి ఆ దైవవాణి అవతరించిన తరువాత ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ జైనబ్(రజి)తో వివాహమాడుటకు సముఖతను చూపిరి. వాస్తవానికి జైనబ్(రజి)ను వివాహం చేసుకోవాలనే ఆలోచన గాని, కోరికగాని ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఎన్నడు కలుగలేదు, ఆ దైవవాణిలో హుజూర్(స) ప్రమేయం కూడ ఏమియు లేదు. అనంతరం హజ్రత్ జైద్ ద్వారనే హజ్రత్ జైనబ్‌నకు వివాహ సందేశము పంపిరి. హజ్రత్ జైనబ్ (రజి) ఈ వివాహాన్ని ఒప్పుకొన్న తర్వాత ఆమె సోదరుడు అబూ అహ్మద్ బిన్ జహష్ ఆమె తరపున వలి (సంరక్షకులై)గా వ్యవహరిస్తూ నాలుగు వందల దిర్హమ్‌ల మెహెర్‌తో ఆcహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో వివాహం జరిపించిరి. ఆ విధముగా అరబ్‌లో కొనసాగుచున్న ప్రాచీన దురాచారము ఆcహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వీయ ఆచరణీయ ఉదాహరణతో ఇస్లాం నుండి పునాదులతో సహా పెకిలి వేయబడెను.

ఇచట ప్రస్తావించదగ్గ మరో విషయమేమనగా జైనబ్ వివాహము గురించి దైవవాణి అందెను, అల్లాహ్ తఆలా ప్రత్యేక ఆదేశముతో ఈ వివాహము జరిగినందున బాహ్య రూపంలో నికాహ్ ఆచారము జరగలేదని సాధారణ చరిత్రకారులు, హదీస్ పండితుల భావన. కాని ఈ భావన సరియైనది కాదు. ఎందుకనగా మొత్తానికి దేవుని ఆదేశంతోనే ఈ వివాహం జరిగింది. పైగా ఆకాశంపై నిఖా చేయబడినట్లు కూడ చెప్పుకోవడం జరుగుతుంది. అయినా కూడ ధర్మశాస్త్రము ప్రకారం నిర్ణయించబడినటు వంటి బాహ్యా సాంప్రదాయము కూడ అల్లాహ్ తాలాయే నిర్ణయించాడు. అలాంటప్పుడు ఈ సాంప్రదాయంను ఎందుకు వదిలి వేయుదురు?. కనుక ఇబ్నే హష్షామ్ ఉల్లేకనమును ముందు కూడ ప్రస్తావించడం జరిగింది. అందులో నికాహ్ బాహ్యరూపంలో జరిగినట్లు ఆధారము గలదు. ఈ విషయంలో ఎలాంటి అనుమానాలకు, సంకోచాలకు చోటు ఇవ్వవలసి అవసం లేదు. ఈ విషయం ఎంతో స్పష్టముగా బహిర్గతమైన విషయం. ఇతర ఉమ్మహాతుల్ మోమినీన్‌ల వివాహం వారి సంరక్షకులు ఈ భూమి మీద జరిపించినచో తమ వివాహమును ఆకాశంలో జరిపించబడినదనే విశిష్టత హజ్రత్ జైనబ్ (రజి) కు గలదని హదీస్‌లలో పేర్కొనడం జరిగింది. అంత మాత్రమున హజ్రత్ జైనబ్ (రజి) వివాహం బాహ్య సాంప్రదాయం ప్రకారం జరుగలేదని భావించకూడదు. ఎందుకనగా బాహ్య సాంప్రదాయం ప్రకారం వివామం జరిగినప్పటికి వారి వివాహం అల్లాహ్ తాలా తన ప్రత్యేక ఆదేశంతో ఆకాశంపైనే నిర్ణయించాడనే విశిష్టత వారికి తప్పకుండా ఉంటుంది. అందుకు భిన్నముగా ఇతర ఉమ్మహాతుల్ మోమినీన్‌ల వివాహం సాధారణ పద్ధతిలో సాంప్రదాయం ప్రకారం జరిగినవి.

మరొక కథనములో ఈ విధముగా గలదు. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జైనబ్ (రజి)తో అనుమతి తీసుకోకుండానే వారి వద్దకు వెళ్ళినట్లు గలదు. ఈ కథనముతో కూడ వారి వివాహం సాంప్రదాయ బద్ధముగా జరుగలేదనే అర్థాన్ని తీసుకోవడం జరుగుతుంది. కాని ఆలోచించి చూసినచో ఈ విషయానికి మరియు వివాహం సాంప్రదాయ బద్ధముగా జరిగినదా? లేదా? అనే అంశానికి ఎలాంటి సంబంధం లేదు. ఒకవేళ ఈ ఘటనతో ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతి లేకుండా జైనబ్ (రజి) ఇంటికి వెళ్ళారని అర్థం తీసుకున్నచో ఇది పొరపాటు అగును. సాంప్రదాయ విరుద్ధ మనబడును. ఎందుకనగా వివాహం తరువాత జైనబ్(రజి) ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇంటికి పద్ధతి ప్రకారము వచ్చిరని బుఖారిలో స్పష్టమైన హదీసు గలదు. అంతేగాని హుజూర్ (స) జైనబ్(రజి) ఇంటికి వెళ్ళినట్లు హదీస్‌లో ఎక్కడకూడ లేదు. కావున ఇక్కడ తెలియునదేమనగా, జైనబ్ (రజి) పద్ధతి ప్రకారం హుజూర్ (స) ఇంటికి వచ్చినప్పుడు , హుజూర్ (స) వారి అనుమతి తీసుకోకుండా వారి వద్దకు వెళ్ళడం ఇదేమి తప్పుదు సాంప్రదాయం కాదు, ధర్మశాస్త్ర విరుద్ధం కాదు. ఎందుకనగా వారు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భార్యగా హుజూర్ (స) ఇంటికి వచ్చినప్పుడు హుజూర్ (స) వారి వద్దకు తప్పకుండా వెళ్ళవలసిందే. అందుకు హుజూర్ (స)కు ఎలాంటి అనుమతి తీసుకోవలసిన అవసరం లేదు. కావున అనుమతి తీసుకోలేదని తెల్పే కథనముతో హుజూర్ (స) బాహ్యముగా నికాహ్ చేసుకున్నారా? లేదా? అనే ప్రశ్నయే తలెత్తదు. వాస్తవమేమనగా ఇబ్నే హష్షామ్ తెల్పిన కథనము ప్రకారం దైవాదేశమున్నను వివాహ ఆచారము పాటించ బడెను. ఇలా జరగవలసిందేనని తెలివి కూడ సూచించుచున్నది. ఒకటి ఏమనగా సాధారణ నియమములో మినహాయింపు ఏమియును లేకుండెను. రెండవది ఈ వివాహం ద్వారా ఒక దురాచారమును అంతమొందించవలసి యుండెను. దాని ప్రభావంను కూడ తుడిచివేయవలసి యుండెను. (దత్తత పుత్రుని భార్యతో వివాహము చేసుకోరాదనే ఒక దురాచమును తొలగించి, దాని ప్రభావమును ముగించాలనే ఉద్దేశముతో ఈ వివాహము జరిగెను.) కావున ఈ వివాహము నకు నికాహ్ ప్రకటన చాలా ముఖ్యమైపోయెను. చాలా మంది సాక్షుల సమక్షములో ఇది జరగవలసి యుండెను. తద్వారా ఈ ఆచారము నేటితో ముగిసిపోయినదని ప్రజలకు తెలియును. (సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 543-546, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి) ఎం.ఏ)

హజ్రత్ జైద్ (రజి) జీవితంను గూర్చి మరియు హజ్రత్ జైనబ్ (రజి) గూర్చి, ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జైనబ్ (రజి) వివాహం చేసుకున్న కారణాల గూర్చి నేను ఎంతో స్పష్టముగా మీ ముందు ప్రస్తావించాను. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో హజ్రత్ జైనబ్ (రజి) వివాహంను గూర్చి నేడు కూడ వ్యతిరేకులు ఆరోపణలు చేస్తుంటారు. నిందలు వేస్తుంటారు. కావున మనకు ఈ అంశంను గూర్చి పూర్తి వివరణ చాలా అవసరం. ఈ అంశంకు చెందిన మరికొన్ని ఘటనలు గలవు. హజ్రత్ జైద్ (రజి)ను గూర్చి కూడ మరి కొన్ని విషయాలు చెప్పవలసి యున్నది. ఈ రెండు అంశాలను గూర్చి ఎంతవరకు చెప్పవలసి ఉండునో అంతవరకు ఇక ముందు కూడ మీ ముందు ప్రస్తావించెదను. హజ్రత్ జైద్ గురించి ఈ పరంపర కొనసాగుచున్నది.

(2వ పేజీ తరువాత) కాని అనంతరం హతమార్చి అక్కడే విసిరేసిరి. ఒక కథనములో పై విధముగా గలదు. మరొక కథనము ప్రకారము అబ్దుల్లాహ్ బిన్ తారిఖ్ తమ చేతులు విడిపించుకొని యుద్ధమునకు సిద్ధమైరి. అప్పుడు అవిశ్వాసులు వారిని రాళ్లతో కొట్టి హతమార్చిరి. ఏమి జరిగినప్పటికిని అవిశ్వాసులు మాత్రం వారిని అక్కడే అమరుడిని చేసి, వారి భౌతిక కాయాన్ని అక్కడే వదిలి వెళ్ళిపోయిరి. వారి ప్రతీకారం తీరిపోయింది, కావున ఖురైష్‌లను సంతోష పెట్టుటకు, తమ బహుమానాలను తెచ్చుకొనుటకు వారు ఖుబైబ్, జైద్‌ను తమ వెంట మక్కా వైపు తీసుకెళ్లిరి. అక్కడికి చేరుకొని వారిని ఖురైషీయులకు విక్రయించిరి. హజ్రత్ ఖుబైబ్ (రజి)ను హారిస్ బిన్ ఆమిర్ బిన్ నౌఫిల్ కొనుగోలు చేసెను, ఎందుకనగా ఖుబైబ్ (రజి) బదర్ యుద్ధములో హారిస్‌ను హతమార్చినారు. అదే విధముగా హజ్రత్ జైద్ (రజి)ను సఫ్వాన్ బిన్ ఉమయ్యా కొనుగోలు చేసెను.

హజ్రత్ ఖబాబ్ (రజి) నుగూర్చియే కొన్ని కథనాలలో ఈ విధముగా గలదు. వీరు (రజి) ఏ అవిశ్వాసుని గృహములో ఉండెవారో ఆ అవిశ్వాసుని కుమారుడు ఆడుకుంటూ వారి వద్దకు వెళ్ళగా, హజ్రత్ ఖబాబ్ (రజి) ఆ బాలుడిని ఎత్తుకొని తన ఒడిలో కూర్చొపెట్టుకొనిరి. ఈ దృశ్యాన్ని చూసి ఆ బాలుడి తల్లి ఆందోళన చెంద సాగెను. హజ్రత్ ఖబాబ్ (రజి) ఆమెతో మీరు ఆందోళన చెందవలసిన అవసరం లేదు, నేను మీ కుమారుడిని ఏమి చేయను. అని తెల్పిరి. ఆ సమయంలో వారి చేతులలో గడ్డం తీసుకునే కత్తిఒకటి గలదు. ఆ కత్తి వలనే ఆ గృహిని ఆందోళనకు గురైనది. మొత్తానికి హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ తారిఖ్ అవిశ్వాసులతో ముందుకు వెళ్లుటకు నిరాకరించి నందున అవిశ్వాసులు వారిని అక్కడే హతమార్చినందున వారు అమరులైనారు. (సీరత్ ఖాతమున్నబీయ్యాన్ పుట 513-515,)

రెండవ అనుచరుల పేరు హజ్రత్ ఆఖిల్ బిన్ బకీర్. హజ్రత్ ఆఖిల్ బనూసాద్ బిన్ లైస్ తెగకు చెందినవారు. (సీరత్ ఇబ్నే హిష్షామ్, పుట 462-463, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001)

హజ్రత్ ఆఖిల్ పుర్వాపు నామము ఘాఫిల్‌కాగా, వీరు ఇస్లాం స్వీకరించిన తర్వాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వీరికి ఆఖిల్ అని నామకరణం చేసిరి. వీరి తండ్రి గారి పేరు జీవిత మరియు చరిత్ర పుస్తకాలలో బుకైర్ అని పేర్కొనడం జరిగింది. అందువలన వీరి పేరును అబూ బుకైర్ అని కూడ పేర్కొనడం జరిగింది. వీరి తండ్రి బుకైర్ మూర్ఖత్వ కాలములో హజ్రత్ ఉమర్ తాత ముత్తాతలు నఫీల్ బిన్ అబ్దుల్ ఉజ్జాకు మిత్రపక్షముగా యుండేవారు. అందువలన బుకైర్ మరియు వారి కుమారులందరు కూడ బనజూూ నుఫైల్‌కు మిత్రపక్షముగానే ఉండేవారు. హజ్రత్ ఆఖిల్, హజ్రత్ ఆమిర్, హజ్రత్ అయాజ్, హజ్రత్ ఖాలిద్ నలుగురు సోదరులు బుకైర్ కుమారులే. వీరందరు కలిసి దారె అర్ఖమ్‌లో ఇస్లాం స్వీకరించిరి. దారె అర్ఖమ్‌లో మొట్ట మొదట ఇస్లాం స్వీకరించింది వీరే. హజ్రత్ ఆఖిల్, హజ్రత్ ఆమిర్, హజ్రత్ అయాజ్, హజ్రత్ ఖాలిద్ మక్కా నుండి మదీనాకు ప్రస్థానమునకు బయలు దేరినప్పుడు తమ కుటుంబ సభ్యులందరిని ప్రోగు చేసుకొని వెళ్లిరి. పిల్లలను, మహిళలను అందరిని తీసుకొని వెళ్ళిపోయిరి. కనుక మక్కాలో వారి కుటుంబీకులెవరు మిగల లేదు. ఇలా వారి గృహముల తులుపులు మూసివేయబడెను. వీరందరు మదీనాలో హజ్రత్ రఫాఅ బిన్ అబ్దుల్ మున్జిర్ గృహములో బస చేసిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఆఖిల్, హజ్రత్ ముబష్షిర్ బిన్ అబ్దుల్ మున్జిర్‌ను సోదరులుగా చేసిరి. వీరిద్దరు బదర్ యుద్ధములో అమరులైరి. మరొక కథనము ప్రకారము రసూలుల్లా సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఆఖిల్ మరియు హజ్రత్ ముజజ్జర్ బిన్ జియాద్ లను సోదరులుగా చేసిరి. హజ్రత్ ఆఖిల్ (రజి) 34 సంవత్సరాల వయస్సులో బదర్ యుద్ధములో అమరులైనారు. వీరి (రజి)ను మాలిక్ బిన్ జుహైర్ జుష్మి అమరుడిని చేసెను. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 208, ఆఖిల్ బిన్ అబి బుకైర్ (రజి) దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1996). (ఉసదుల్ ఘాబా సంపుటి 3, పుట 113, ఆఖిల్ బిన్ అబి బుకైర్ (రజి) దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2008)( అల్ అసాబ ఫిత్తమీజ్, సంపుటి 3, సుట 466, ఆఖిల్ బిన్ బుకైర్(రజి) దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2005)

ఇబ్నె ఇస్‌హాఖ్ ఇట్లనిరి. నలుగురు సోదరులు కలిసి బదర్ యుద్ధములో పాల్గొన్నట్లు హజ్రత్ అయాస్ మరియు వారి నలుగురు సోదరులైన హజ్రత్ ఆఖిల్ (రజి), హజ్రత్ ఖాలిద్ (రజి), హజ్రత్ ఆమిర్ (రజి)లు కాకుండ మరెవరు కూడ బదర్ యుద్ధములో కలసి పాల్గొన్నట్లు మాకు ఎక్కడ కనిపించలేదు. (అల్ అసాబ ఫిత్తమీజ్ సంపుటి 1, పుట 310, అయాస్ బిన్ బుకైర్ (రజి) దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2005)

జైద్ బిన్ అస్లమ్ ఇట్లనిరి. అబూ బుకైర్ కుమారుడు ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి, ఓ రసూలుల్లాహ్! మా సోదరికి ఫలానా వ్యక్తితో వివాహము జరిపించండి అని వేడుకొనిరి. అప్పుడు బిలాల్ గురించి మీ అభిప్రాయమేమిటి? అని ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అడిగిరి. అనగా ఈ నలుగురు సోదరులు కలసి వచ్చి లేదా వారందరిలో ఎవరో ఒకరు వచ్చి వారి సోదరి కోసం సంబంధం మాట్లాడమని విన్న వించుకొనిరి. అందుకు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ బిలాల్ (రజి) ప్రస్తావన చేసిరి. బహుశా వారికి హజ్రత్ బిలాల్ రజి గురించి సంతృప్తి లేనందున తిరిగి వెళ్లిపోయిరి. మరల ఆ సోదరులు రెండవ సారి ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి, ఓ రసూలుల్లాహ్! మా సోదరికి ఫలానా వ్యక్తితో వివాహము జరిపించండి అని వేడుకొనిరి. అప్పుడు కూడ బిలాల్ గురించి మీ అభిప్రాయమేమిటి? అని ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అడిగిరి. వారు మరల అలాగే తిరిగి వెళ్లిపోయిరి. మూడవ సారి ఆ నలుగురు సోదరులు ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి, ఓ రసూలుల్లాహ్! మా సోదరికి ఫలానా వ్యక్తితో వివాహము జరిపించండి అని వేడుకొనిరి. అప్పుడు కూడ బిలాల్ గురించి మీ అభిప్రాయమేమిటి? స్వర్గవాసుడైన వ్యక్తి గురించి మీ అభిప్రాయమేమిటి? అని ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని అడుగగా, చివరికి అప్పుడు వారు తమ సోదరి వివాహము హజ్రత్ బిలాల్‌తో చేయించిరి.( అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 126, బిలాల్ బిన్ రిబాహ్, దారుల్ అహ్యా అత్తరాసుల్ అరబి, బెహ్‌రూత్ 1996)

మరో అనుచరుని పేరు హజ్రత్ జైద్ బిన్ హార్స (రజి). హజ్రత్ జైద్ (రజి) తండ్రి పేరు హార్స బిన్ షరాహీల్‌తో పాటు హార్స బిన్ షురాహ్ బీల్ అని కూడ పేర్కొనడం జరిగింది. వీరి తల్లి గారి పేరు సుఅద బిన్త్ సఅలబ. హజ్రత్ జైద్ (రజి) యమన్ దేశంలోనే అతి గౌరవ ప్రదమైన తెగగా భావించే బనూ ఖుజాఅ తెగకు చెందినవారు. హజ్రత్ జైద్‌ను బాల్యములోనే వారి తల్లి తన వెంట తీసుకొని అమ్మగారింటికి వచ్చేసిరి. అక్కడి నుండి బనూ ఖైన్ ప్రయాణికులు వెళ్లుచుండిరి. ప్రయాణములో అలసట తీరుటకు వేసుకున్న గుడారము ముందు హజ్రత్ జైద్ (రజి) ఆడుకుంటుండగా అక్కడి నుండి హజ్రత్ జైద్‌ను అపహరించి బానిసగా మార్చి ఒకాజ్ జాతరలో హకీమ్ బిన్ హజామ్‌నకు నాలుగు వందల దిర్‌హమ్‌లకు విక్రయించిరి. హకీమ్ బిన్ హజామ్ తన అత్తమ్మ (తండ్రి సోదరి) హజ్రత్ ఖదీజ బిన్తె ఖువైలద్‌నకు హజ్రత్ జైద్‌ను అందజేసిరి. అనంతరం తమ బానిసలందరితో పాటు హజ్రత్ జైద్‌ను కూడ హజ్రత్ ఖదీజా(రజి) ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు అప్పగించిరి. (సీరతున్నబవియ్యతు, లి ఇబ్నే హిష్షామ్, పుట 188, జికరుల్ ఇస్లాం జైద్ అసానియా, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001) (సీరతుస్సహాబ సంపుటి 2, పుట 165, హజ్రత్ జైద్ బిన్ సాబిత్ ప్రచురణ దారుల్ ఇషాఅత్ కరాచి.)

మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ జైద్‌ను కొనుగోలు చేసి మక్కాకు తీసుకవచ్చిన సమయంలో వారి వయస్సు 8 సంవత్సరాలు. (ఉమ్దతుల్ ఖారి, షరహ్ సహి బుఖారి, కితాబుల్ జనాయజ్ బాబ్ మన్‌జలస ఇందల్ ముసిబతు యఅరఫు పిల్ హుజ్‌ని, సంపుటి 8, పుట 94, ప్రచురణ దారుల్ ఫికర్ బెహ్‌రూత్)

హజ్రత్ జైద్ తప్పిపోవడంతో వారి తండ్రి హార్సకు చాలా బాధ కలిగినది. కొంత కాలము తర్వాత బనూ కలబ్‌నకు చెందిన కొందరు వ్యక్తులు హజ్ చేయటకు మక్కా వచ్చి, వారు హజ్రత్ జైద్‌ను గుర్తు పట్టిరి. హజ్రత్ జైద్ వారితో "నేను ఖానా కాబా సమీపములో బనూ ముఆద్ వంశమునకు చెందిన ఒక మర్యాదగల కుటుంబములో వుంటున్నాను. కావున మీరు బాధపడవలసిన అసవరం లేదని నా కుటుంబానికి చెప్పండి" అని సమాచారము అందించిరి. బనూ కలబ్‌నకు చెందిన వ్యక్తులు వెళ్లి వారి తండ్రికి సమాచారము అందించగా, అప్పుడు వారి తండ్రి ఇట్లనిరి. కాబా దేవుని ప్రమాణముగా! అతడు నా కొడుకేనా? అని వారిని ప్రశ్నించిరి. ప్రజలు వారికి ముఖ కవలికలు, గుర్తులు వివరించగా, అనంతరం వారి తండ్రి హార్స, చిన్నాన కాబ్ మక్కాకు బయలు దేరిరి. మక్కాలో ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొని పరిహారము తీసుకొని తన కుమారుడు హజ్రత్ జైద్‌ను విడిచిపెట్టాలని వేడుకొనిరి. ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వెంటనే జైద్‌ను పిలిచి అతని అభిప్రాయమడగగా హజ్రత్ జైద్ తన తండ్రి, చిన్నానతో వెళ్లుటకు నిరాకరించిరి. (సీరతుస్సహాబ సంపుటి 2, పుట 165-168, జద్ బిన్ హార్స ప్రచురణ దారుల్ ఇషాఅత్ కరాచి)

ఈ సంఘటనను హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు ఇట్లు వివరించిరి. హజ్రత్ ఖదీజా రజియల్లాహు అనుహా ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో వివాహం చేసుకున్న తరువాత వారు (రజి) “ నేను ధనవంతురాలిని, వారు (స) పేదవారు, ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఏమి అవసరం వచ్చినను సహాయం కొరకు నన్ను అడుగవలసి ఉ ఒడును. బహుశా ఈ పద్ధతిని ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తట్టుకోలేక పోవచ్చును. అప్పుడు దాంపత్యజీవితం ఎలా కొనసాగుతుంది?” అని ఆలోచించిరి. హజ్రత్ ఖదీజా (రజి) చాలా వివేకవంతురాలు. తెలివిగల వారు, అర్థం చేసుకోగల వ్యక్తిత్వం గల మహిళ. కావున నా సంపదంతయు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అర్పించినచో వారికి ఫలాన అవసరంకు నా భర్యను అడుగవలసి వచ్చింది అనే భావన కలుగదు. వారికి నచ్చిన విధముగా దానిని వారు (స) ఖర్చు చేసుకొందురు అని ఆలోచించిరి. అందుకే వివాహం జరిగిన కొన్ని రోజులకే వారు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో నేను ఒక అభిప్రాయమును మీతో పంచుకోదలచాను. ఒకవేళ మీరు అందుకు అనుమతి నిచ్చినచో నేను మీ ముందు ప్రస్తావించెదను అని అనుమతిని కోరిరి. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అందుకు సమ్మతిస్తూ మీ అభిప్రాయము ఏమిటో తెల్పమని అనుమతినిచ్చిరి. అప్పుడు హజ్రత్ ఖదీజా (రజి) “ నా సంపదనంతయు, నా సేవకులు, బానిసలు అందరిని మీకు అర్పించాలని నిర్ణయించుకున్నాను. ఇక నుండి ఇందతయు మీ సంపదయే అగును. మీరు దీనిని స్వీకరించినచో నాకు చాలా ఆనందము కలుగును. అదృష్టవంతురాలిగా భావించబడుదును” అని తమ నిర్ణయమును విన్నవించిరి. ఈ అభిప్రాయమును ఆలకించిన తరువాత ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం “ ఖదీజా! నీవు వెనుకముందు బాగా ఆలోచించే ఈ నిర్ణయం తీసుకున్నావా?. ఒకవేళ నీవు నీ సంపదనంతయు నాకు అప్పగించినచో, ఆ సంపదంతయు నాదే అవుతుంది. నీ కంటూ ఏమియు ఉండదూ” అని వివరించిరి. అందుకు హజ్రత్ ఖదీజా (రజి) “ నేను బాగా ఆలోచించన తరువాతయే ఈ నిర్ణయం తీసుకున్నాను, సాఫల్యమైన జీవితానికి ఇంతకన్న మరో మార్గము లేదు” అని సమాధానమునిచ్చిరి. అప్పుడు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం “మరొక సారి ఆలోచించుము” అని సలహానిచ్చిరి. అందుకు హజ్రత్ ఖదీజా (రజి) “ నేను బాగా ఆలోచించాను” అని సమాధానమిచ్చిరి. అప్పుడు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఖదీజా (రజి)తో “ ఒకవేళ నీ సంపదనంతయు నాకు అప్పగించి, నీ బానిసలను నాకు అప్పగించినచో నా లాంటి మానవులు బానిసలుగా జీవితం గడపడంను నేను ఏ మాత్రం ఇష్టపడను. అన్నింటికన్న ముందు నేను బానిసలకు స్వతంత్రమును కల్పించుదును” అని కార్యాచరణను తెల్పిరి. అందుకు హజ్రత్ ఖదీజా (రజి) ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో “ ఇకపై ఈ సంపద మొత్తానికి మీరే యజమాని, మీకు నచ్చిన విధముగా ఈ సంపదను ఖర్చు చేయు పూర్తి అధికారము మీకు గలదు” అని తమ అభిప్రాయమును విన్నవించు కొనిరి. వారి (రజి) ఈ అభిప్రాయమును ఆలకించిన తరువాత ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చాలా ఆనందమును వ్యక్త పర్చిరి. వెంటనే హుజూర్ (స) ఇంట్లో నుండి బయటికి వచ్చి, ఖానా కాబాకు వెళ్ళి అక్కడ అందరి సమక్షంలో “ ఖదీజా తన సంపదనంతయు నాకు అర్పించినది, వారి బానిసలను కూడ నాకు అప్పగించినది. కావున నేడు నేను ఆ బానిసలందరికి స్వతంత్రమును  కల్పిస్తున్నాను” అని ప్రకటణ చేసిరి. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఈ సంఘటణను ఇంత వరకు ప్రస్తావించి మరల ఇలా వ్రాసిరి. ఒకవేళ ఈ రోజులలో ఎవరికైన ధనము దొరికినచో వారు మోటర్ సైకిల్ కొనుగోలు చేద్దాం, భవంతులను నిర్మించుకుందాం, యూరప్ దేశాలను తిరిగి వద్దాం అని ప్రణాళికలు వేసుకుంటారు. ఇలాంటి వ్యవహారాలు గాకుండా ఈ రోజులలో మరి కొన్ని విచిత్రాలు చూడడానికి వస్తున్నాయి. అవేమనగా, ఒకవేళ ఎవరి భార్య అయినా తన భర్తకు తన సంపదను అప్పగించినచో వారు తమ కోరికలన్నింటిని తీర్చుకోవడమే గాకుండా, భార్య హక్కులను చెల్లించడానికి కూడ నిరాకరిస్తుంటారు. అపై సంపదతంయు మన చేతికి వచ్చినది, కావున ఇకపై వారిని బానిసలుగానే చూడాలని పూర్తి స్థాయిలో ప్రయత్నిస్తుంటారు. ఫలితముగా భార్యలకు కూడ తప్పని పరిస్థితులను ఎదుర్కొవలసి వస్తుంది. కాని ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయి, ఆలోచన ఎంత గొప్పగా ఉండేదనగా, ధర్మమార్గములో సంపద ఖర్చు కావలను, దేవుని మార్గములో ధనము ఖర్చు కావలెను, మానవులను బానిసలుగా మార్చిన సంస్కృతిని అంతం చేయాలి,  ఇవి హుజూర్ (స) ఆలోచనలు. మొత్తానికి ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు “నాలాంటి దేవుని ప్రాణులు, తెలివి తేటలు గలవారు బానిస జీవితంను ఎందుకు గడపాలి” అనే ఆలోచనలు పుట్టుకొచ్చాయి. ఈ ఆలోచనలు కేవలం అరబ్ దేశస్థులనే గాకుండా, ప్రపంచ ప్రజలందరిని కూడ విస్మయం పర్చుచుండెను. అయినా కూడ వారు (స) ఈ విన్నూత ఆలోచనలకు అనుగుణముగా ప్రకటణ చేసిరి. ఈ విధముగా ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమకు సంపద లభించినప్పటికి అసాధారణ ధాన గుణమును ప్రదర్శించిరి.

రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం “ నేను బానిసలందరికి స్వతంత్రమును కల్పిస్తున్నాను” అని ప్రకటించగానే  బానిసలందరు వెళ్లిపోయిరి. కాని తర్వాత కాలంలో హుజూర్ (స) కుమారునిగా ప్రసిద్ధులైన హజ్రత్ జైద్ బిన్ హార్స మాత్రం హుజూర్ (స) వద్దకు వచ్చి “మీరు నాకు స్వతంత్రమును ఇచ్చినారు కాని నేను ఈ స్వతంత్రమును కోరుయికోవడం లేదు, నేను మీ వద్దనే ఉంటాను ” అని తమ అభిప్రాయమును తెల్పిరి. కాని ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మాత్రం “ఇకపై నీవు స్వంతంత్రుడవు, కావున మీ స్వదేశానికి వెళ్లి మీ బంధు మిత్రులతో కలసి ఉండము” అని పట్టుబట్టిరి. కాని హజ్రత్ జైద్ (రజి) మాత్రం “నాపై మీరు చూపించిన ఆప్యాయతలు, ప్రేమాను రాగాల వలన మీరే నాకు అందరికంటే ఎక్కువ ప్రియమైన వారు” అని విన్నవించుకొనిరి. వాస్తవానికి జైద్(రజి) ఒక ధనిక కుటుంబానికి చెందిన వారు. కాని దోపిడీ దారులు వారిని బాల్యంలో అపహరించి, మరొకరికి విక్రయించిరి. అలా వారు ఒకరి నుండి మరొకరికి విక్రయించబడుతూ  చివరికి హజ్రత్ ఖదీజా(రజి) చెంతకు చేరుకొనిరి. మరోవైపు వారి తండ్రికి, వారి చిన్నానకు వారిని గూర్చి చాలా ఆవేదన కలుగుచుండెను. వారిని వెతుకుచూ బయలుదేరిరి. జైద్ (రజి) రోమ్‌లో ఉన్నాడని తెలిసి అక్కడికి వెళ్ళారు, కాని అప్పటికే మరల వారు అరబ్ వారికి విక్రయించబడ్డారని తెలుసుకొని అరబ్‌కు కూడ చేరుకున్నారు. అలా అరబ్ చేరుకున్న తరువాత జైద్ (రజి) మక్కాలో ఉన్నారనే విషయం వారికి తెలిసింది. మక్కాకు చేరుకున్న తరువాత జైద్ (రజి) ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద ఉన్నారనే విషయం వారికి తెలిసింది. అలా వారు వెతుకుచు ఆcహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొని “ మేము మీ మంచితనము, ఉపకార గుణమును గూర్చి విని మీ వద్దకు వచ్చినాము. మా కుమారుడు మీ వద్ద బానిసగా వున్నాడు. మీరు అడిగిన ధనమును చెల్లించటానికి మేము సిద్ధంగా వున్నాము. కావున మీరతనిని విడిచిపెట్టండి, అతని తల్లి వృద్ధురాలు, తన కుమారుడి కోసం రోజు ఏడుస్తూ అంధత్వంను కొని తెచ్చుకుంది, కావున మీరు కోరుకున్నంత ధనమును తీసుకొని అతనిని విడిచి పెట్టినచో మీరు మేలు చేసిన వారగుతారు.” అని ప్రాధేయ పడసాగిరి. అప్పుడు రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వారితో “మీ కుమారుడు నా బానిస కాదు. నేనెప్పుడో అతనికి స్వేచ్ఛనిచ్చితిని” అని చెప్పి, అనంతరం హుజూర్ (స) జైద్‌ను పిలిపించిరి. ఆపై జైద్(రజి)తో “నిన్ను తీసుకెళ్లడానికి నీ తండ్రి, చిన్నాన వచ్చారు. నీ తల్లి వృద్ధురాలు, నీ కోసం రోదిస్తూ అంధత్వమును కొని తెచ్చుకున్నది.  నేను నీకు ముందే స్వేచ్ఛనిచ్చాను. ఇకపై నీవు నా బానిస కావు. నువ్వు వారితో వెళ్లవచ్చును.” అని ఆదేశించిరి. అందుకు హజ్రత్ జైద్(రజి) “మీరు నాకు స్వతంత్రము నిచ్చినారు. కాని నేను స్వతంత్రముగా ఉండాలనుకోవడం లేదు. నేటికి నన్ను

## ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

“క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని  వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా  గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము.” (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)

దుఆ ఆశించువారు
SUFI AHMAD Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

నేను మీ బానిసగానే భావించుకొనుచున్నాను" అని సమాధానమిచ్చిరి. అప్పుడు హుజూర్ (స) జైద్ (రజి)తో "నీ తల్లి చాలా బాధపడుచున్నది. నీ తండ్రి, చిన్నాన ఎంతో దూరం ప్రయాణము చేసి, ఇబ్బందులను ఎదుర్కొనుచు నిన్ను తీసుకెళ్లుటకు ఇక్కడికి వచ్చినారు. కావున నువ్వు వీరితో వెళ్లిపోవడమే ఉత్తమం" అని నచ్చజెప్పిరి. జైద్ (రజి) తండ్రి, చిన్నాన కూడ వారి(రజి)కి చాలా నచ్చజెప్పిరి. అయినను జైద్ వారితో వెళ్లుటకు నిరాకరించిరి. ఆపై వారితో "మీరు నిస్సందేహంగా నా తండ్రి, చిన్నానలే. నాపై మీకు ప్రేమానురాగాలవు గలవు. కాని వీరి(స)తో ఏర్పడిన అనుబంధమును నేను తెంచుకోలేను. నా తల్లి నా గురించి బాధ పడుతుందని తెలుసుకున్న తరువాత నాకు కూడ చాలా బాధ వేస్తుంది. కాని వీరిని అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను విడిచి నేను బ్రతకలేను, తల్లి బాధ పడుతుందని తెలుసుకొని ఒకవైపు బాధ వేస్తుంది, కాని మరోవైపు ఆ బాధ కంటే వీరిని వదిలి రావలని అనే బాధయే పెద్దదిగా ఉంది." అని తమ అభిప్రాయమును తెలియ పర్చిరి. జైద్ ఇలా తన అభిప్రాయమును తెల్పిన వెంటనే ఆం హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం జైద్‌ను ఖానాకాబాకు తీసుకవెళ్లి "జైద్ చూపించిన ప్రేమానురాగాల వలన నేటి నుండి జైద్‌ను నా కుమారుడిగా స్వీకరిస్తున్నాను" అని ప్రకటించిరి. అందుకు జైద్ తండ్రి, చిన్నాన చాలా ఆనందపడి సంతోషంగా తిరిగి వెళ్లిపోయిరి. ఎందుకనగా అతడు చాలా ఆనందముతో, సుఖమయమైన జీవితము గడుపుచున్నాడని వారు చూచిరి. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవర్తనల వైభవమేమనగా జైద్ విశ్వసనీయత చూపించినప్పుడు వారు సల్లల్లాహు అలైహి వసల్లం కూడ అసాధారణ రీతిలో ఉపకారమును ప్రదర్శించిరి. (తఫ్సీరే కబీర్ సంపుటి 10, పుట334-335).

ఈ సంఘటన గురించి సీరత్ హజ్రత్ ఖాతమున్నబియ్యీన్‌లో ఇలా వివరించడం జరిగింది. జైద్ (రజి)ను తీసుకవెళ్ళడం కొరకు వారి తండ్రి మరియు చిన్నాన వచ్చినప్పుడు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జైద్‌తో "నీవు వెళ్ళుటకు నేను సంతోషంతో అనుమతినిస్తున్నాను" అని తెల్పిరి. అందుకు జైద్ (రజి) హుజూర్ (స)కు నేను మిమ్ములను విడిచి వెళ్ళుటకు ఏ మాత్రం సిద్ధముగా లేను , మీరు నాకు నా తండ్రి మరియు చిన్నాన కన్న ఎక్కువ అని సమాధానమిచ్చిరి. అప్పుడు జైద్ (రజి) తండ్రి కోపంతో నీవు స్వతంత్రముపై బానిసత్వంనకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నావా?, మేము నిన్ను విడిపించుటకు వచ్చాము, మా వెంట తీసుకవెళ్ళుటకు వచ్చాము, కాని నీవు మాత్రం నేను బానిసగానే ఉంటానని సమాధానమిస్తున్నావు అని జైద్‌ను మందలించెను. ఈ విషయమును క్రొత్తగా ఇక్కడ లిఖించడం జరిగింది. అప్పుడు జైద్ (రజి) తన తండ్రితో నేను హుజూర్ (స)లో ఎన్నో విశిష్టతలను, సుగుణాలను చూశాను, కావున నేను వీరిపై మరెవరికి ప్రాధాన్యతనివ్వలేను అని తన నిర్ణయాన్ని నిర్భయముగా తెల్పిరి.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జైద్ (రజి) సమాధానము వినగానే వెంటనే లేచి నిలబడి, జైద్‌ను తనతో ఖానకాబాకు తీసుకవెళ్ళి ప్రజలారా! నేటి నుండి నేను జైద్‌కు సంపూర్ణ స్థాయిలో స్వతంత్రమును ప్రకటించుచున్నాను. పైగా ఇతనిని నా కుమారుడిగా దత్తత తీసుకుంటున్నాను, ఇకపై ఇతడే నా వారసుడు, ఇతడికి నేను వారసుడిని ఇందుకు మీరు సాక్ష్యముండమని అని ఎలుగెత్తి ప్రకటించిరి. వాస్తవానికి గతంలోనే జైద్‌కు స్వతంత్రమును ప్రకటించి నప్పటికి ఆ సమయంలో అందరికి తెలిసేటట్లు ప్రకటించిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అలా ప్రకటించిన రోజు నుంచి హజ్రత్ జైద్ (రజి) జైద్ బిన్ హార్స అని పిలువబడుటకు బదులు జైద్ బిన్ ముహమ్మద్ పిలువబడు చుండిరి. కాని ప్రస్థానము తర్వాత "దత్తత తీసుకున్న కుమారులను తమ స్వీయ కుమారులని చెప్పుకోవడం ధర్మబద్ధము కాదు" అని అల్లాహ్ తఆలా ఆదేశించినందున అప్పటి నుండి మరల జైద్ బిన్ హార్స అని పిలువబడిరి. కాని జైద్ పట్ల ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆప్యాయతలో ఎక్కడా తేడా రాలేదు. పైగా ఈ విశ్వసనీయుడైన సేవకునితో గతంలో వ్యవహరించిన దానికన్న ఎక్కువ ఉత్తమముగా వ్యవహరించేవారు, రోజు రోజుకు వారి ఆప్యాయతలో అభివృద్ధి చెందుతూనే పోయింది. ఆ ఆప్యాయత జైద్ మృతి చెందిన తర్వాత ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సేవకురాలైన ఉమ్మె ఐమన్‌తో పుట్టిన జైద్ కుమారుడు ఉసామా బిన్ జైద్‌తో కూడ హుజూర్ (స) అలాంటి ప్రేమానురాగాలతోనే వ్యవహరించేవారు.

జైద్ విశిష్టతలలో ఒక విశిష్టత ఏమనగా అనుచరులందరిలో వీరి నామము మాత్రమే స్పష్టంగా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ప్రస్తావించబడెను. (సీరత్ ఖాతమున్నబీయ్యీన్, పుట 110-111, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (ఎం.ఏ))

మరొక కథనములో ఈ విధముగా గలదు, హజ్రత్ జైద్ పెద్ద సోదరులైన హజ్రత్ జబిల్లా ఈ విధముగా ఉల్లేఖించిరి. నేను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదికి చేరుకొని " నా సోదరుడిని నాతో పంపించగలరు" అని వేడుకొంటిని. (బహుశా ఈ ఘటన తరువాత కాలంలో జరిగి ఉండవచ్చును.) అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం " నీ సోదరుడు ఇక్కడున్నాడు, ఒకవేళ అతడు వెళ్ళుటకు సిద్ధముగా ఉన్నచో నేను అతనిని అడ్డుకొనను" అని తెల్పిరి. అప్పుడు జైద్ (రజి) " ఓ రసూలుల్లాహ్! నేను ఎన్నడు కూడ మరెవరికి మీపై ప్రాముఖ్యతనివ్వను" అని నిర్మొహమాటముగా తెల్పిరి. అందుకు హజ్రత్ జబిలా (రజి) "నా అభిప్రాయము కన్న నా సోదరుని నిర్ణయమే ఉత్తమముగా ఉన్నది" అని తరువాత కాలంలో వివరించిరి. (కంజులే ఆమాల్, సంపుటి 13, పుట 397, బాబ్ ఫజాయిలు స్సహాబ, జైద్ బిన్ హార్స (రజి) హదీస్ 37065, ప్రచురణ మోససతుర్రిసాలత్ బెహ్‌రూత్ 1985)

హజ్రత్ జైద్ (రజి) సోదరుని గూర్చి మరొక కథనము ఈ విధముగా కూడ లభించును. హజ్రత్ జబలా (రజి) వయస్సులో హజ్రత్ జైద్ (రజి) కన్న పెద్దవారు. ఒక సందర్భములో ఒకరు మీ ఇద్దరిలో మీరు పెద్దవారా? లేక జైద్ (రజి) పెద్దవారా? అని అడగగా, హజ్రత్ జబలా(రజి) "జైద్ నా కంటే పెద్దవారు. కాని నేను వారి కంటే ముందుగా జన్మించినాను అంతే" అని సమాధానమిచ్చిరి. అనగా హజ్రత్ జైద్ ఇస్లాం స్వీకరించుటలో నా కంటే ముందున్నందున వారే గొప్పవారని దీని అర్థము. (అర్రోజుల్ అనఫ్ ఫి షరహ్ సీరతున్నబవియ్యతు లి ఇబ్నే హష్షామ్ సంపుటి 3, పుట 19, ఇస్లాం జైద్, దారుల్ కుతుబుల్ హదీస)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. మేము ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వతంత్ర బానిస అయినా జైద్ బిన్ హార్సను జైద్ బిన్ ముహమ్మద్ అని పిలిచేవారము. కొంతకాలము తరువాత పవిత్ర ఖుర్‌ఆన్ యొక్క ఈ సూక్తి అవతరించినది. ఉద్ఊహుం లి ఆబాఇహిం హువ అఖ్సతు ఇందల్లాహి (అహ్‌జాబ్:6) అనగా దత్తత తీసుకున్న వారిని వారి తండ్రి పేరుతోనే పిలువుము. అల్లాహ్ దృష్టిలో ఇది చాలా న్యాయబద్ధమైన చర్యఅగును. (సహి బుఖారి, కితాబుత్తఫ్సీర్, బాబ్ ఉద్ఊహుం......హదీస్ 4782)

హజ్రత్ బరా(రజి) ఇట్లనిరి. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ జైద్ (రజి) తో انت اخونا ومولنا అని అనిరి. అనగా నువ్వు నా సోదరుడవు, నా మిత్రుడవు. (సహి బుఖారి, సంపుటి 7, పుట 224, కితాబుల్ ఫజాయిల్ అస్‌హాబ్ నబియ్యి సల్లల్లాహు అలైహి వసల్లం బాబ్ మనాకిబ్ జైద్ బన్ హార్స...)

మరొక కథనము ఈ విధముగా కూడ గలదు. యా జైద్ అన్‌త మౌలాయ వ మిన్ని వ ఇలయ్య వ అహబ్బున్నాసి ఇలయ్య అనగా ఓ జైద్ నీవు నా మిత్రుడవు, నాలో నుండి ఒక భాగానివి, నీవు నాకు అందరికన్న ఎక్కువ ప్రీతి పాత్రుడవు. (అల్ అసాబ ఫిత్తమీజి స్సహాబ సంపుటి 2, పుట 497, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1995)

హజ్రత్ ఇబ్నే ఉమర్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. హజ్రత్ ఉమర్ రజియల్లాహు తాలా అనుహు హజ్రత్ ఉసామ బిన్‌జైద్ (రజి)కు నాకన్న ఎక్కువ ఉపకార వేతనంను నిర్ణయించిరి. వీరు హజ్రత్ ఉమర్ (రజి) కుమారులు. వారే స్వయముగా ఈ విషయమును తెల్పుచున్నారు. ఉసామా (రజి) హజ్రత్ జైద్ (రజి) కుమారులు. హజ్రత్ ఉసామాకు ఉపకార వేతనం నిర్ణయించినప్పుడు ఉమర్ (రజి) కుమారుడి కన్న ఎక్కువగా నిర్ణయించిరి. అందుకు నేను ఉమర్ (రజి) ఉసామాకు ఎందుకు ఎక్కువ నిర్ణయించారు?. అని ప్రశ్నించాను. అందుకు ఉమర్ (రజి) వారి కుమారిడితో " ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నీ కన్న ఎక్కువగా హజ్రత్ ఉసామాను ప్రేమించేవారు" అని సమాధానమిచ్చిరి. ఉసామా అనబడే జైద్ (రజి) కుమారుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు నీకన్న ఎక్కువ ఇష్టం, అదే విధముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు నీ తండ్రికన్న ఎక్కువగా హజ్రత్ జైద్ (రజి)ను ప్రేమించేవారు. హజ్రత్ ఉమర్ (రజి) స్వయముగా తెల్పునదేమనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు నా కన్న ఎక్కువ హజ్రత్ జైద్ (రజి) అంటేనే ఇష్టం ఉండేవారు. (అల్ అసాబ ఫిత్తమీజి స్సహాబ సంపుటి 2, పుట 497, జైద్ బిన్ హార్స, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1995).

హజ్రత్ అలీ (రజి) ఇలా ఉల్లేఖించిరి. రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం స్వతంత్ర బానిస అయినా హజ్రత్ జైద్ బన్ హార్స (రజి) పురుషులలో అందరి కన్న ముందు విశ్వాసించారు. మరియు నమాజ్ సల్పినారు.

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ వార పత్రిక
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516 ఖాదియాన్
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 4. Thursday, 18 JUL 2019 Issue No. 29

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

(కంజూలుల్ ఆమాల్, సంపుటి 13, పుట 397బాబ్ ఫజాయిలు స్సహాబ జైద్ బిన్ హార్స హదీస్ 37063, ప్రచురణ మోససతుర్రిసాలత్ బెహ్రూత్ 1985)

ఈ విషయమును తెల్పుచూ హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్హు ఇట్లనిరి. "అన్ని వర్గాల ప్రజలను అల్లాహ్ తాలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు అందించిరి. ఉస్మాన్ (రజి), తల్హా (రజి) మరియు జుబైర్ (రజి)లు మక్కాలోనే అతి ఉన్నతమైన వంశానికి చెందినవారు. ఒకవేళ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో అందరు చిన్న చిన్న వర్గాలకు చెందిన వారే ఉన్నారు, ఉన్నత వర్గాలకు చెందిన వారు ఎవరు హుజూర్ (స)ను స్వీకరించలేదని ఎవరైన ఆరోపణలు చేసినచో ఉస్మాన్(రజి), జుబైర్ (రజి), తల్హా (రజి) వారికి సమాధానం చెప్పుటకు గలరు." (మేము ఉన్నత వర్గానికి చెందినవారము) " ఒకవేళ మరెవరైన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కేవలం సంపన్నులనే తమ వెంట ఉంచుకున్నారు, ప్రపంచములో ఎక్కువ శాతం ఉన్నటు వంటి పేదలు వారి (స) ధర్మమును స్వీకరించలేదు అని ఆరోపణలు చేసినచో హజ్రత్ జైద్ (రజి) మరియు హజ్రత్ బిలాల్ (రజి) వారికి సమాధానము ఇచ్చుటకు ఉన్నారు. ఒకవేళ మరెవరైన ఇది కేవలం నవ యువకుల ఆట అని ఆరోపణలు చేసినచో వారికి సమాధానం ఇచ్చుటకు హజ్రత్ అబూబకర్ (రజి) గలరు. హజ్రత్ అబూబకర్ (రజి) నవ యువకుడు, అనుభవం లేని వారు కాదు కదా!. వారు ఏ కారణం చేత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను స్వీకరించినారు?. మొత్తానికి వారు ఏ విధమైన ఆరోపణలు చేయుటకు ప్రయత్నించిన కూడ వారి ఆరోపణలు ఖండించుటకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు సజీవ నిదర్శనముగా నిలబడి యున్నారు. అల్లాహ్ తాలా వైపు నుండి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అందిన ఇదొక పెద్ద అనుగ్రహం. ఈ విషయమును తెలియజేస్తూనే ఇలా తెలుపబడింది. వ వజఅన అన్క విజ్రక ల్లజి అన్కజ జహరక అనగా నీ వెన్నుముకను విరగొట్టునట్టి బరువును మేము స్వయముగా ఎత్తుకున్నాము. నీవు ఆ పని వైపు చూపు మరల్చుతూనే నేను ఈ పనిని చేయగలనా? అని ఆశ్చర్యమును వ్యక్తపర్చావు. కాని అల్లాహ్ తాలా కేవలం ఒక్కరోజులోనే నీకు 5గురు మంత్రులను అనుగ్రహించెను. అబూబకర్ (రజి) అను స్థంభం ఇస్లాం కప్పును కాపాడుటకు నిలబడెను, ఖదీజా (రజి) అను స్థంభం ఇస్లాం కప్పును కాపాడుటకు నిలబడెను, అలీ (రజి) అనబు స్థంభం ఇస్లాం కప్పును కాపాడుటకు నిలబడెను, జైద్ (రజి) అను స్థంభం ఇస్లాం కప్పును కాపాడుటకు నిలబడెను, వర్కా బిన్ నౌఫిల్ అను స్థంభం కూడ ఇస్లాం కప్పును కాపాడుటకు నిలబడెను. ఆ విధముగా నీ ఒక్కరిపైన ఉన్నటువంటి బరువును వారందరు కలసి ఎత్తుకొనిరి. "

(తఫ్సీరే కబీర్, సంపుటి 9, పుట 140)

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అనుహు మరల ఇలా తెల్పిరి. " వారి(స)తో చాలా దగ్గరి సంబంధమున్నటు వంటి వారు వారి(స)ని విశ్వసించిరి. అనగా హజ్రత్ ఖదీజా(రజి) వారి(స) సతీమణి, అలీ(రజి) వారి(స) చిన్నాన కుమారుడు, జైద్(రజి) వారు(స) స్వేచ్ఛనిచ్చిన బానిస మరియు అబూబకర్ (రజి) వారి(స) మిత్రులు. వారు సల్లం అబద్ధం చెప్పలేరనే నిదర్శనమే వారి విశ్వాసానికి మూలమయ్యెను." వారి (స) సన్నిహితులందరు ఈ విధముగానే తెలుపేవారు.

(యూరప్ పర్యటన, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 8, పుట 543)

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజియల్లాహు అనుహూ హజ్రత్ జైద్ బిన్ హార్స (రజి) ఇస్లాంను స్వీకరించు విషయమును గూర్చి ఈ విధముగా తెల్పిరి. "ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ కర్తవ్య నిర్వాహణను ప్రారంభించిన సమయంలో అందరి కన్న ముందుగా హజ్రత్ ఖదీజా (రజి) విశ్వసించిరి. వారు ఒక్క క్షణం కూడ ఆలస్యం చేయలేదు. హజ్రత్ ఖదీజా (రజి) విశ్వసించిన తరువాత పురుషులలో మొదట విశ్వసించిన వారి విషయంలో చరిత్ర కారులు కొంత ఆయోమయంలో పడ్డారు. కొందరు హజ్రత్ అబూబకర్ (రజి) అబ్దుల్లాహ్ అబి ఖహఫా అని పేర్కొనగా, మరి కొందరు అప్పటికే 10 సంవత్సరాల వయస్సు ఉన్నటు వంటి హజ్రత్ అలీ (రజి) పేరును పేర్కొన్నారు, మరి కొందరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వతంత్ర బానిస అయినా హజ్రత్ జైద్ (రజి) బిన్ హార్స నామమును పేర్కొన్నారు. మన దృష్టిలో ఈ ఆయోమయం వ్యర్థమైనదే. ఎందుకనగా హజ్రత్ అలీ(రజి) మరియు హజ్రత్ జైద్ (రజి) ఇరువురు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కుటుంబ సభ్యులే. హుజూర్ (స) సంతానం వలే వారి(స)తో ఉండేవారు. కావున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రకటన చేయడమే ఆలస్యం, వెంటనే వారు విశ్వసించి ఉంటారు. పైగా వారిని నుండి ఎలాంటి మాట పూర్వక స్వీకారపు అవసరం కూడ ఉండక పోవచ్చును. కావున వారి పేరును మధ్యలో ప్రస్తావించి చర్చించడం అనవసరం. మిగిలిన వారిలో హజ్రత్ అబూబకర్ (రజి). వారు పద్ధతి ప్రకారంగా అందరి కంటే ముందుగా విశ్వసించి విశ్వాసంలోనే ముందుకు వెళ్ళారు."

(సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 121, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి))

అనగా వయస్కులు, వివేక వంతులు, అర్థం చేసుకొనువారు. ఆ కాలంలో పిల్లలు కూడ త్వరగా అర్థం చేసుకునేవారు. మాషా అల్లాహ్. కాని ప్రపంచం పేర్కొను వివేక వంతులు, గ్రహితలు మాత్రం పురుషులలో ముందుగా విశ్వసించిన వారు హజ్రత్ అబూబకర్ (రజి). మొత్తానికి వీరు నలుగురు. ఒక మహిళ, ముగ్గురు పురుషులు. ఈ నలుగురు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించినారు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) తెల్పినట్లుగా వీరందరికి చాలా గొప్ప స్థాయి గలదు.

తాయిఫ్ ప్రయాణములో కూడ హజ్రత్ జైద్ (రజి) ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వెంట యుండిరి. తాయిఫ్ మక్కా నుండి దక్షణ తూర్పు దిశలో 36 మైళ్ళ దూరంలో గలదు. ఎంతో పచ్చదనం, అహోర్లాదకరమైన ప్రాంతమది. అక్కడ చాలా శ్రేష్టమైన ఫలాలు పండుతుంటాయి. అక్కడ సఖీఫ్ తెగ ప్రజలుండే వారు.

(ముఅజముల్ బలదాన్, సంపుటి 3, పుట 241, లుఘతుల్ హదీస్ 3, పుట 46)

హజ్రత్ అబూతాలిబ్ మృతిచెందిన తర్వాత ఖురైషీయులు మరల రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను హింసించడం మొదలు పెట్టిరి. అప్పుడు వారు సల్లల్లాహు అలైహి వసల్లం జైద్ బిన్ హార్సను వెంటబెట్టుకొని తాయిఫ్ వెళ్లిరి. ఇది నబ్వీ 10వ సంవత్సరంలోని సంఘటన. షవ్వాల్ నెలలోని ఇంకా కొన్ని రోజులు మిగిలి వుండగా వారు పది రోజుల వరకు తాయిఫ్లో వుండిరి. అప్పుడు వారు తాయిఫ్లోని నాయకులందరిని కలిసిరి. కాని ఒక్కరు కూడ వారి సందేశమును స్వీకరించలేదు. తమ యువకులు వారి సందేశమును స్వీకరిస్తారని వారికి అనుమానము కలిగినప్పుడు, అనగా వారి యువకులు, సాధారణ ప్రజలు ఎక్కడ ఇస్లాం ధర్మమును స్వీకరిస్తారో అనే భయం వారికి కల్గింది. అందుకే వారు "ఓ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) మీరు మా నగరమును వీడి మీ సందేశమును ఆమోదించే ప్రాంతానికి వెళ్లండి" అని హెచ్చరించిరి. అనంతరం దుష్టులను వారిపై ఉసుగొల్పగా, వారు హుజూర్ (స) రాళ్ళతో కొట్టిరి. అందుకు హుజూర్ (స) రెండు పాదరక్షలు రక్తముతో నిండి బయటికి ప్రవహించ సాగెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపై విసరబడుచున్న రాళ్లను హజ్రత్ జైద్ (రజి)తమపై తీసుకొనుటకు చాలా వరకు ప్రయత్నించారు. ఈ క్రమంలోనే హజ్రత్ జైద్ తలపై చాలా గాయాలయ్యెను."

(అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి1, పుట 165, జికర్ సబబ్ ఖరూజ్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తాయీఫ్, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

హజ్రత్ జైద్(రజి)ను గూర్చి చాలా విషయాలు గలవు. ఇన్షా అల్లాహ్ రాబోవు ఖుత్బాలో వాటిని ప్రస్తావింతును.

☆ ☆ ☆

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz